సునీత వ్యాఖ్యలు సత్యదూరం





PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd


అశోక్ నగర్‌కు ఇళ్ల రిజిస్ట్రేషన్ కరువు....





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 319 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- బుధవారం 12 నవంబర్ 2025


బాంబు దాడి నిందితులను

# వదలబోం

భూటాన్ పర్యటనలో ప్రధాని మోడీ హెచ్చరిక

బాధాతప్ప హృదయంతో ఇక్కడికి వచ్చానని వెల్లడి




ఆ ముగ్గురి కలయికతో

# అద్భుతమైన ప్రగతి


- ఇకనుంచి అంతా నన్ను మామా అని పిలవండి
- గుంటూరు జిల్లా పర్యటనలో కేంద్రమంత్రి శివరాజ్ సింగ్




**గుంటూరు, 11(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలయిక అద్భుతమని కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కొనియాడారు. ఈ ముగ్గురూ కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు. గుంటూరు జిల్లాలో పర్యటించిన కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. మిగతా2లో...

# 14 వరకు నేరుగా హాజరు కావాల్సిందే

- జగన్‌కు సిబిఐ కోర్టు ఆదేశం



**హైదరాబాద్,నవంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వ్యక్తిగత హాజరు మినహాయింపు ఇవ్వాలన్న పిటిషన్‌పై హైదరాబాద్‌లోని సీబీఐ కోర్టులో మంగళవారం విచారణ జరిగింది. జగన్ అభ్యర్థనపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ సీబీఐ కౌంటర్ దాఖలు చేసింది. దీంతో వ్యక్తి గత హాజరు మినహాయింపు ఇవ్వాలన్న మోమోను జగన్ తరఫు న్యాయవాది వెనిక్కి తీసుకున్నారు. కొంత సమయం ఇస్తే వ్యక్తిగతంగా విచారణకు హాజరవుతారని చెప్పారు. ఇందుకోసం వారం రోజులు సమయం ఇవ్వాలని జగన్ తరఫు న్యాయవాది కోరగా.. మిగతా2లో...

# అశ్రునయనాల మధ్య అందెశ్రీ అంత్యక్రియలు

- పాడెమోసి ప్రేమ చాటుకున్న సిఎం రేవంత్
- హాజరైన పలువురు నేతలు..మంత్రులు..కళకారులు
- పోలీసుల గౌరవ వందనం మధ్యఅంత్యక్రియలు పూర్తి
- అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తాం
- ఆయన పేరు శాశ్వతంగా నిలిచేలా ప్రయత్నిస్తా..
- పద్మశ్రీ కోసం గతంలోనే కేంద్రానికి లేఖ రాసా
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,నవంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్):** అశ్రు నయనాల మధ్య ప్రకృతి కవి, రచయిత అందెశ్రీ అంత్యక్రియలు ముగిశాయి. ప్రభుత్వ అధికారిక లాంఛనాల నడుమ ఘట్‌కేసర్‌లోని ఎన్ఎఫ్‌సీ నగర్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. పోలీసులు మూడుసార్లు గాలిలోకి కాల్పులు జరిపిన తర్వాత అంతిమ సంస్కారాలు నిర్వహించారు. మంగళవారం ఉదయం అందెశ్రీ అంతిమయాత్ర ప్రారంభమైంది. అంతకుముందు లాలాపేటలోని అందెశ్రీ నివాసం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్‌కేసర్ వరకు అంతిమ యాత్ర నిర్వహించారు. అంతమయాత్రలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీలు వీ.హనుమంతరావు, సర్వే సత్యనారాయణ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క పాల్గొన్నారు. అందెశ్రీ భౌతికకాయానికి నివాళులు మిగతా2లో...



# సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు అవసరం

ఎక్స్ వేదికగా డిప్యూటి సిఎం పవన్ ఆశాభావం

**అమరావతి,నవంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్):** సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ డిమాండ్ చేశారు. సెక్యులరిజం రెండు మార్గాల్లో ఉంటుందని, మత విశ్వాసాల రక్షణ, గౌరవం అంశంలో రాజీ ఉండదని ఆయన అన్నారు. మన సనాతన ధర్మం అత్యంత ప్రాచీనమైందని, నాగరికతతో ఆ ధర్మం వర్థిల్లుతున్నదని, ఇలాంటి సమయాల్లో సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. తన ఎక్స్ అకౌంట్‌లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంగళవారం ఓ పోస్టు చేశారు. ఆ పోస్టులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మిగతా2లో...

# నవీన్ యాదవ్‌కు భారీ మెజార్టీ

- తిరుగులేని ఆధిక్యంతో కాంగ్రెస్ విజయం
- క్షేత్రస్థాయిలో పరిస్థితులు గమనించాం
- పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ ధీమా



**హైదరాబాద్,నవంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో...కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు భారీ మెజారిటీ వస్తుందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ తిరుగులేని ఆధిక్యంతో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పోలింగ్ జరిగిన తీరు, క్షేత్ర స్థాయిలో తమ పార్టీ కార్యకర్తలు, నాయకులు చెబుతున్న సమాచారం మేరకు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు భారీ మెజారిటీ వస్తుందని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ సరళిపై ఆయన స్పందించారు. చాలా ప్రశాంతంగా ఉప ఎన్నిక జరిగిందన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున తమ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతు ఇచ్చినట్లు క్షేత్రస్థాయి పరిస్థితులు స్పష్టం చేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి, అభ్యర్థికి మద్దతు ఇచ్చినట్లుగా అక్కడ ఉన్న తమ నాయకుల మిగతా2లో...



# జూబ్లీహిల్స్‌లో ముగిసిన పోలింగ్

- సాయంత్రం వరకు 47.16 శాతం పోలింగ్ నమోదు
- క్యూ లైన్‌లో ఉన్న వారికి ఓటేసే అవకాశం
- షేక్‌పేట డివిజన్‌లో పోలీసుల లాఠీఛార్జి
- పలువురు ఎమ్మెల్యేలపై కేసు నమోదు

**హైదరాబాద్,నవంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్):**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. ఓటర్లు పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో పోలింగ్ శాతం తక్కువగా నమోదయ్యింది. గత పక్షం రోజులుగా హోరాహోరీ ప్రచారం చేసి, ఓట్లను అర్థించిన ఓటర్లు పెద్దగా స్పందించ లేదు. మిగతా2లో...

# నక్కలగండి పూర్తికాక తీవ్ర ఇబ్బందులు

- సాగర్ తలాపున ఉన్నా నీటి గోస తప్పడం లేదు
- నక్కలగండి నిర్వాసితులతో కవిత సమావేశం



**హైదరాబాద్,11(పిసిడబ్ల్యూ న్యూస్):** నాగార్జున సాగర్ ప్రాజెక్టు తల మీద ఉన్నా నల్గొండ జిల్లాలోని కొన్ని మండలాలకు ఇప్పటికీ నీరు అందడంలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని నక్కల గండి ప్రాజెక్టు సందర్శించి నిర్వాసితులతో మాట్లాడారు. కేసీఆర్ గత ఉప ఎన్నికల ముందు నెల్లికల్ లిఫ్ట్ పనులు ప్రారంభించినా అప్పటి జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి ఏడాదిలో పూర్తి చేస్తామని లేకుంటే రాజీనామా చేస్తామని వాగ్దానం చేశారని గుర్తుచేశారు. అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం నెల్లికల్ లిఫ్ట్ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయకపోవడం దారుణమని చెప్పారు. పత్తి రైతులు గత ప్రభుత్వంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అమ్ముకున్నారని.. పత్తి రైతుల కోసం సీసీఐ నిబంధనలు మిగతా2లో...

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నేతల బెదిరింపులు

- మహిళ అని కూడా చూడకుండా హేళన
- ఓటమి భయంతోనే ఆగడాలకు దిగారన్న సునీత




**హైదరాబాద్,నవంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్):** జూబ్లీహిల్స్‌లో ఓటర్లను కాంగ్రెస్ నేతలు బెదిరించారని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటేయాలని బెదిరింపులకు దిగుతూ.. మాట వినకపోతే బూతులు మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళ అభ్యర్థి అని చూడకుండా బూతులు మాట్లాడతారా అని మండిపడ్డారు. జూబ్లీహిల్స్‌లో జరుగుతున్న రౌడీయిజం భరించలేక మాగంటి సునీత ఉద్వేగానికి గురయ్యారు. కాంగ్రెస్ గూండాల బెదిరింపులకు ఓటర్లు భయపడవద్దని సూచించారు. విజ్ఞతతో ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. జూబ్లీహిల్స్‌లో మిగతా2లో...

# వరద బాధితులకు ప్రభుత్వం తక్షణ సాయం

రూ.12.99 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు



**హైదరాబాద్,నవంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్):** మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన వరద బాధితుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వరద బాధిత కుటుంబాలకు రూ.12.99 కోట్లు తక్షణ సాయం అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. మొంథా తుఫాను ప్రభావంతో ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాలో భారీ వర్షాలు కురిసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వరదల్లో నష్టపోయిన కుటుంబాలకు తక్షణ సాయం అందిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మిగతా2లో...

# అశ్రునయనాల మధ్య అందెశ్రీ అంత్యక్రియలు

(మొదటి పేజీ తరువాయి)

అర్పించారు. అందెశ్రీ పార్థీవ దేహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. మంగళవారం ఉదయం ఘట్కేసర్ చేరుకున్న సీఎం.. అందెశ్రీ అంత్యక్రియలకు హాజరయ్యారు. అందెశ్రీ కుటుంబ సభ్యులను సీఎం రేవంత్ రెడ్డి ఓదార్చారు. లాలాపేట్ జయశంకర్ స్టేడియం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్కేసర్ వరకు అంతిమయాత్ర సాగింది. అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలను తెలంగాణ ప్రభుత్వం నిర్వహించింది. అందె శ్రీ అంత్యక్రియల్లో మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, అద్లూరి లక్ష్మణ్, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, వి. హనుమంతరావు పాల్గొన్నారు. రచయిత అందెశ్రీ మరణం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన అంత్యక్రియల సందర్భంగా సీఎం అందెశ్రీ పాడెమోసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ నేతలను నేరుగా కలవవని చెప్పిన అందెశ్రీ, ఆ తరువాత మీడియా మధ్యమం ద్వారా కలిశాం.. ఆయన మరణం నాకు వ్యక్తిగతంగా ఆప్తుడిని కోల్పోయిన బాధను కలిగించింది అన్నారు. అందెశ్రీకి సముచిత న్యాయం కల్పిస్తాం.. ఆయన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. జీవితాంతం తెలంగాణ కోసం జీవించిన వ్యక్తి.. కళాకారుడిగా, రచయితగా ఆర్థికంగా ఎంత ఇబ్బంది పడ్డారో అందరికి తెలుసు అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఉన్నంత వరకు అందెశ్రీ కీర్తి శాశ్వతం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆయన రచించిన రచనలు 20 వేల నిప్పుల వాగు పుస్తకాలను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అందుబాటులో పెడతాం అన్నారు. అందెశ్రీ అభిమానుల నుంచి సూచనలు తీసుకుంటాం.. ఏనాడు ఆర్థిక ఇబ్బంది గురించి ఆరోగ్యం గురించి ఆలోచించని వ్యక్తి అందెశ్రీ.. అతన్ని కోల్పోవడం బాధాకరంగా ఉంది.. అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని కేంద్రానికి లేఖ రాశా, ఈ విషయంపై ప్రధాని మోదీని కలిసి విజ్ఞప్తి చేస్తాను.. అందుకు కేంద్రమంత్రులు సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ కోరారు. అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు. అలాగే ఆయన రచించిన జయజయహే తెలంగాణ పాటను పాఠ్యాంశంగా తీసుకొస్తామని తెలిపారు. అందెశ్రీ రచనలను పుస్తక రూపంలో తీసుకొస్తామని చెప్పారు. అందెశ్రీ నిప్పుల వాగు పుస్తకం ఒక గైడ్ అన్నారు. అందెశ్రీ రచనలు అన్ని లైబ్రరీల్లో ఉండేలా చర్యలు తీసుకుంటామని.. ఆయన పేరు, స్ఫూర్తి శాశ్వత్వంగా ఉండేలా చూస్తామన్నారు. అందెశ్రీ పాట, మాట గొప్ప స్ఫూర్తిని ఇచ్చిందని.. ఎన్నో సందర్భాల్లో ఇద్దరం కలిసి అనేక కీలక అంశాలపై చర్చించామని గుర్తు చేసుకున్నారు. అందెశ్రీని కలిసినప్పుడల్లా సొంత అన్నను కలిసినట్లుగా ఉండేదన్నారు. గద్దర్ తో పాటు అందెశ్రీ పాటు తెలంగాణ ఉద్యమానికి ఎంతో బలాన్ని ఇచ్చాయని అన్నారు. అందెశ్రీ జయజయహే పాట తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి నింపిందని.. అందుకే జయజయహే పాటను రాష్ట్ర గీతంగా గుర్తించామని తెలిపారు. ఆయన పేరుతో ఒక స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అందెశ్రీ వ్యక్తిగతంగా తన మనసుకి దగ్గర వ్యక్తి అని.. ఆయన లేని లోటు నా కుటుంబానికి వ్యక్తిగతంగా తీరని లోటన్నారు. అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని గత ఏడాది కేంద్రానికి లేఖ రాశామని కానీ అవార్డు రాలేదన్నారు. ఈ సంవత్సరం కూడా కేంద్రానికి లేఖ రాస్తామని.. ఆయనకు పద్మశ్రీ గౌరవం దక్కేలా కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి సహకరించాలని కోరారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలుగా అందెశ్రీని పద్మశ్రీతో గౌరవించుకునేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

# జూబ్లీహిల్స్‌లో ముగిసిన పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఉదయం నుంచి మందకొడిగా సాగిన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. పోలింగ్ సమయం ముగిసే నాటికి క్యూలైన్లలో నిల్చున్న వారందరికీ ఓటేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. యూసుఫ్‌గూడ మహబూబ్ ఫంక్షన్ హాల్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దొంగ ఓట్ల విషయంలో నిలదీసిన బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ నేతలు దాడులకు పాల్పడ్డారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి.. ఇరు పార్టీల నేతలను సర్దిచెప్పారు. కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అయితే సాయంత్రం 5 గంటల సమయం వరకు 47.16 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తంగా పోలింగ్ దాదాపు 50 శాతం వరకు చేరుకునే అవకాశం ఉంది. ఈ నెల 14వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ మందకొడిగా సాగినప్పటికీ నియోజకవర్గంలోని కొన్ని డివిజన్లలో మాత్రం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా షేక్‌పేట డివిజన్ లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఘర్షణ వాతావరణం నెలకొనడంతో, పోలీసులు రంగంలోకి దిగి లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చింది. అక్కడ పోలింగ్ బూత్‌లు 4, 5, 6, 7, 8 వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున గుమిగూడారు. వాళ్ల హడావిడి చేయడంతో పోలీసులు వెళ్ళిపోవాలని వార్నింగ్ ఇచ్చారు.. కానీ, గులాబీ కార్యకర్తలు వెనక్కి తగ్గకపోవడంతో పోలీసులు లాఠీలకు పని చెప్పారు. పలువురు కార్యకర్తలను బూత్ ఏరియాస్ నుంచి చెదరగొట్టడానికి లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చింది. ఈ ఉద్రిక్తత వెనుక నాన్–లోకల్స్ ఇష్యూ ఉంది.. ఎన్నికల నిబంధనల ప్రకారం? నాన్–లోకల్స్ నియోజకవర్గంలో తిరగకూడదు. అయినప్పటికీ, బీఆర్ఎస్ మాజీ మంత్రులు, నాయకులు బూత్‌ల వద్దకు వచ్చి హడావిడి చేస్తూ? ఓటర్లను ఇన్‌ఫ్లుయెన్స్ చేసే ప్రయత్నం చేస్తున్నారు అని కాంగ్రెస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై ఇరు వర్గాల మధ్య పెద్ద గొడవ జరగడంతో పోలీసులు ఇరు వర్గాలను చెల్లాచెదురు చేయాల్సి వచ్చింది. ఒకవైపు ఓటింగ్ పర్సంటేజ్ మందకొడిగా సాగుతుంటే? మరోవైపు బస్తీలలో ఓటర్లను డబ్బులతో ఇన్‌ఫ్లుయెన్స్ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, డబ్బులు అందకపోవడం వల్ల కూడా ఓటర్లు ఓటింగ్‌కు రావట్లేదని ఓపెన్‌గా మాట్లాడుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి నేపథ్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో బీఆర్ఎస్ తరపున మాగంటి సునీత, కాంగ్రెస్ తరఫున నవీన్ యాదవ్, బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు.ఇదిలావుంటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన పలువురిపై హైదరాబాద్ పోలీసులు 3 కేసులు నమోదు చేశారు. ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, రామచంద్రనాయక్, రాందాస్‌పై మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, మెతుకు ఆనంద్‌పై బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు నమోదైనట్లు పోలీసులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠినంగా వ్యవహరిస్తున్నట్లు హైదరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విధానంలో ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా జరగాలంటే ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని గౌరవించాలని సూచించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్టు గమనిస్తే వెంటనే డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# సునీత వ్యాఖ్యలు సత్యదూరం

- సానుభూతి పొందే ప్రయత్నం
- తిప్పికొట్టిన మంత్రి పొన్నం



హైదరాబాద్,నవంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్): జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రశాంతంగా కొనసాగింది. మధ్యాహ్నం మూడు గంటల సమయానికి 40.20 శాతం నమోదయ్యింది. తమను పోలింగ్ స్టేషన్ల దగ్గరకు రాకుండా అడ్డుకుంటున్నారంటూ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆరోపించారు. ఈ క్రమంలో సునీత వ్యాఖ్యలకు మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాజకీయ సానుభూతి ప్రకటనలు కురిపిస్తున్నారని అన్నారు. సునీత వ్యాఖ్యలు ఎన్నికల కోడ్ ఉల్లంఘించినట్లేనని అన్నారు పొన్నం. ఓటమి భయంతోనే బీఆర్ఎస్ అభ్యర్థి తమపై విమర్శలు చేస్తున్నారని అన్నారు పొన్నం. ప్రజలు తమ ఇష్టానుసారం ఓటు వేసే హక్కు ఉందని.. పోలింగ్ బైంలో స్థానికేతర నేతలు ఉంటే కేసు పెట్టాలని అన్నారు. అయితే.. ఉదయం పోలింగ్ కాస్త నెమ్మదిగా జరిగినా.. గంట గంటకి నెమ్మదిగా ఓటింగ్ శాతం పెరుగుతోంది. మధ్యాహ్నం వచ్చే వరకు పోలింగ్ శాతం క్రమంగా పెరుగుతోంది. మధ్యాహ్నం మూడు గంటల సమయానికి వరకు 40.20 శాతం పోలింగ్ నమోదయ్యింది. చివరి రెండు గంటల్లో సాయంత్రం 4 నుంచి 6 వరకు పోలింగ్ శాతం పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మొత్తం 407 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరుగుతోంది. నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు ఉండగా.. 58 మంది మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. జూబ్లీహిల్స్ లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. నియోజకవర్గంలో భారీ సంఖ్యలో బలగాలను మోహరించారు.

# నక్కలగండి పూర్తికాక తీవ్ర ఇబ్బందులు

(మొదటి పేజీ తరువాయి)

సడలించాలని డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లాలో అధికంగా ఉన్న పత్తి రైతుల కష్టాలు జిల్లా మంత్రులకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రతి పక్ష పార్టీ నేతలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మునిగిపోయారు తప్ప ప్రజల కష్టాలు పట్టడం లేదని దుయ్యబట్టారు. ఎన్టీఆర్ హయాంలో రూపకల్పన చేసిన ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు ఆధారంగా నక్కల గండి ప్రాజెక్ట్ కట్టాలని నిర్ణయించారు. 2009లో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం 545 కోట్లతో ప్రాజెక్ట్ ప్రణాళిక సిద్ధం చేసింది. అప్పటికే తెలంగాణ ఉద్యమం సాగుతుండటంతో పనులు జరగలేదు. తెలంగాణ వచ్చే వరకు కూడా ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ పనులు నత్తనడకన సాగాయి. తెలంగాణ వచ్చాక 8 కిలోమీటర్ల వరకు టన్నెల్ తవ్వే ప్రయత్నం జరిగింది. కానీ సాంకేతిక కారణాలతో ప్రాజెక్ట్ పనులను ఆపాల్సి వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సాంకేతిక లోపాలను పట్టించుకోలేదు. దాంతో పెద్ద ప్రమాదం జరిగి 8 మంది చనిపోయారు. ఇప్పటికి నక్కల గండి సహా మరో రెండు తాండాల ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. మొత్యా తాండా ప్రజల పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. అసలు ఈ ప్రభుత్వం ఎస్ఎల్ బీసీని ఎప్పుడు పూర్తి చేస్తుందో చెప్పాలి' అని కవిత డిమాండ్ చేశారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నేతల బెదరింపులు

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్‌కు ఓటమి భయం పట్టుకుందని మాగంటి సునీత అన్నారు. స్టేట్‌లో ఉన్న ఆకు రౌడీలంతా జూబ్లీహిల్స్‌లో తిరుగుతున్నారని తెలిపారు. సురేశ్ యాదవ్ అనే వ్యక్తి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులకు జూబ్లీహిల్స్‌లో ఏం పని అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో తిరగాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. పోలింగ్ కేంద్రాల వద్ద బీఆర్ఎస్ ఏజెంట్లు కూర్చుంటే వాళ్లను కూర్చోనివ్వడం లేదని తెలిపారు.పోలింగ్ బూతుల్లోని టేబుళ్లను బయట పడేస్తున్నారని తెలిపారు. పోలీసులు వారి దగ్గరి టేబుల్స్, చైర్లు లాక్కొని దౌర్జన్యం చేస్తున్నారని మండిపడ్డారు. బిర్యానీల్లో డబ్బులు పెట్టి ఓటర్లకు ఇస్తున్నారని చెప్పారు. బిర్యానీ ప్యాకెట్లను చూసి కూడా పోలీసులు వదిలేస్తున్నారని తెలిపారు. కొన్ని బూత్‌ల్లో రిగ్గింగ్ చేస్తున్నారని ఆరోపించారు. వికలాంగులకు వీల్‌చైర్స్ కూడా సరిపడేంతగా పెట్టలేదని తెలిపారు. రజియా అనే అమ్మాయి ఇంటికి వెళ్లి దాడులకు దిగుతున్నారని అన్నారు. ఓటింగ్‌కు ఇంకా నాలుగు గంటల సమయం ఉండగా.. దయచేసి ప్రజలంతా బయటకొచ్చి ఓట్లు వేయాలని మాగంటి సునీత కోరారు. జూబ్లీహిల్స్ ఓటర్లు చైతన్యం ప్రదర్శించి ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని రౌడీరాజ్యంగా మార్చేశారని తెలిపారు. నవీన్ యాదవ్ మనుషులు వచ్చి రేపు నీ సంగతి చెప్తానని నన్నే బెదిరించారని పేర్కొన్నారు. ఇలాంటి రౌడీ రాజ్యాన్ని అడ్డుకోవాలంటే కేసీఆర్ పార్టీని గెలిపించాలని కోరారు. నా భర్త మాగంటి గోపీనాథ్ ఎన్నో ఎన్నికల్లో పోటీ చేశారు.. కానీ ఇంత దౌర్జన్యం ఎప్పుడూ చూడలేదని సునీత అన్నారు. 13వ తేదీవరకు ఎన్ని కుట్రలు చేస్తారో చేయండి.. 14వ తేదీ తర్వాత నేను గెలిచాక అందరి సంగతి చెబుతానని హెచ్చరించారు. జూబ్లీహిల్స్ ప్రజలందరికీ బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు.

# బాంబు దాడి నిందితులను వదలబోం

న్యూఢిల్లీ,నవంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్): ఢిల్లీలోని ఎర్రకోట వద్ద బాంబు దాడికి పాల్పడిన నిందితులను ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. దేశంలోని పలు దర్యాప్తు సంస్థలు ఈ ఘటనపై దర్యాప్తును ముమ్మరం చేశాయని.. దాడికి గల కారణాలను దర్యాప్తు సంస్థల అధికారులు త్వరలో వెల్లడించనున్నారని తెలిపారు. అమాయకుల ప్రాణాలు తీసిన వారిని ఎట్టిపరిస్థితుల్లో నూ వదలబోమని దేశ ప్రజలకు హామీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పేలుడులో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోదీ భూటాన్ పర్యటనలో ఉన్నారు. ఆ దేశ రాజధాని థింపులో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. బాంబు పేలుడు వెనక ఉన్న కుట్రదారులను వదలబోమని.. బాధ్యులందరినీ చట్టం ముందు నిలబెడతామన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఏజెన్సీలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. ఢిల్లీ పేలుడు మనసు కలచి వేసిందన్నారు. భూటాన్ పర్యటనలో ఉన్న మోడీ.. ఢిల్లీ పేలుడుపై స్పందిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. చాలా బాధాకరమైన హృదయంతో భూటాన్ వచ్చాను. బాధితుల దుఃఖాన్ని అర్థం చేసుకున్నాం. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తాం. ఢిల్లీ బాంబ్ పేలుడు సూత్రధారులను విడిచిపెట్టబోం. కుట్రదారులను చట్టం ముందు నిలబెడతాం. ఇప్పటికే ఉగ్ర కుట్ర మూలాలను గుర్తించాం. ఢిల్లీ ఘటనపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూనే ఉన్నాం. పేలుడుపై అర్ధరాత్రి వరకు సమీక్షలు చేస్తూనే ఉన్నాం. బాధితుల వెంట దేశమంతా ఉందని మోదీ తెలిపారు. రెండు రోజుల పర్యటన కోసం ప్రధాని మోదీ మంగళవారం ఉదయం భూటాన్ వెళ్లారు. పర్యటన ముగించుకుని బుధవారం ఢిల్లీకి చేరుకోనున్నారు. అనంతరం రేపు సాయంత్రం 5:30 గంటలకు కేబినెట్ సమావేశం కానుంది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

# ఆ ముగ్గురి కలయికతో అద్భుతమైన ప్రగతి

(మొదటి పేజీ తరువాయి)

మధ్యప్రదేశ్‌లో ప్రజలు నన్ను మామ అని పిలుస్తారు.. ఇకపై ఏపీ వారికి కూడా నేను మామనే అని వ్యాఖ్యానించారు. గుంటూరు జిల్లా వెంగళాయపాలెం చెరువు వద్ద వాటర్ షెడ్ పథకం కింద రూ.1.20 కోట్లతో చేపట్టిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మొక్కలు నాటారు. బావిలో నుంచి స్వయంగా నీళ్లు తోడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వెంగళాయపాలెం చెరువు పునరుద్ధరణ చూశాక చాలా సంతోషం వేసిందని శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. పురాతన చెరువును అత్యాధునికంగా తీర్చిదిద్దారని తెలిపారు. దీనిద్వారా ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. పశువులకు తాగునీరు లభిస్తుందని అన్నారు. మత్స్య సంపద పెంచడానికి, బోటింగ్ సౌకర్యానికి చెరువును ఉపయోగించవచ్చన్నారు. వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, ఓపెన్ థియేటర్ వంటివి ప్రజలకు ఆనందాన్ని ఆరోగ్యాన్ని పంచుతాయని చెప్పారు. దేశవ్యాప్తంగా ఇదే తరహాలో చెరువుల పునరుద్ధరణ చేస్తామని మాటిచ్చారు. కేంద్రమంత్రి హోదా కంటే కూడా ప్రజలకు సేవ చేయడం కోసమే ఆంధ్రాకు వచ్చానని శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. ప్రజా సేవను దైవ పూజగా భావిస్తానని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లో నన్ను మామ అని అంటారని.. ఇకపై ఏపీ ప్రజలకు కూడా నేను మామనే అని వ్యాఖ్యానించారు.

# 14 వరకు నేరుగా హాజరు కావాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

ఈనెల 21 వరకు న్యాయస్థానం సమయం ఇచ్చింది. యూరప్ పర్యటనకు వెళితే ఈ నెల 14వరకు కోర్టుకు హాజరు కావాలని గతంలోనే సీబీఐ కోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే.

# సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు అవసరం

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందూ సమాజం కోసం ఆ బోర్డు ఉండాలన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం కేవలం యాత్రా స్థలం మాత్రమే కాదు అని, అది పవిత్ర ఆధ్యాత్మిక యాత్రకు కేంద్రమని, తిరుపతి లడ్డూ కేవలం స్వీటు మాత్రమే కాదు అని, అదొక భావోద్వేగం అన్నారు. మన స్నేహితులు, కుటుంబీకులు, దగ్గరవారికి ఆ లడ్డూను ఎంతో ప్రేమతో పంచిపెడుతామని పవన్ కళ్యాణ్ అన్నారు. ఇది మనలో ఉన్న సామూహిక నమ్మకానికి, విశ్వాసాన్ని చాటుతుందన్నారు. ప్రతి ఏడాది సగటున 2. 5 కోట్ల మంది భక్తులు తిరుమలను దర్శించుకుంటారని, సనాతన విధానాలు అవలంబిస్తున్న వారి మనోభావాలను దెబ్బతీయాలని చూసినా, లేక హేళన చేసినా, అది కేవలం బాధను మాత్రమే కలిగించదు అని, లక్షలాది మంది భక్తుల నమ్మకాన్ని దెబ్బతీసినట్లు అవుతుందని పవన్ కళ్యాణ్ అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన ఎక్స్‌లో తిరుపతి లడ్డూపై ఓ పత్రిక రాసిన కథనాన్ని రీపోస్టు చేశారు. టీటీడీ లడ్డూ తయారీ కోసం ఉత్తరాఖండ్‌కు చెందిన డెయిరీ సంస్థ నెయ్యి సరఫరాలో అక్రమాలకు పాల్పడినట్లు ఆ కథనం పేర్కొన్నది. ఒక్క పాలచుక్కను కూడా సేకరించని ఆ సంస్థ ఎలా 68 లక్షల కేజీ నెయ్యిని సరఫరా చేసిందని కథనంలో ప్రశ్నించారు. 2019 నుంచి 2024 వరకు ఆ డెయిరీ సంస్థ సుమారు 250 కోట్ల ఖరీదైన నెయ్యిని టీటీడీకి సరఫరా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

# నవీన్ యాదవ్‌కు భారీ మెజార్టీ

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా తెలుస్తోందని పేర్కొన్నారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ మహేష్ కుమార్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... రెగ్యులర్‌గా పర్యవేక్షిస్తూ అందరికీ సలహాలు, సూచనలు ఇస్తూ ముందుకు నడిపించారని కొనియాడారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, మహిళ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ విభాగాలతోపాటు సీనియర్ నాయకులు అందరూ ప్రభుత్వ పథకాలను జనంలోకి తీసుకెళ్లడంలో విజయవంతం అయ్యారన్నారు. తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉండటంతో.. తమ అభ్యర్థికి పెద్ద ఎత్తున మద్దతు ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. భారీ మెజారిటీతో తమ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# వరద బాధితులకు ప్రభుత్వం తక్షణ సాయం

(మొదటి పేజీ తరువాయి)

పలు జిల్లాల్లో వర్షాలతో దెబ్బతిన్న ఇళ్లకు రూ.15,000 చొప్పున సాయం అందిస్తూ రెవెన్యూ విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ ఉత్తర్వులు విడుదల చేశారు. జిల్లా కలెక్టర్లు పంపించిన నివేదికల ప్రకారం 15 జిల్లాల్లో 8662 ఇండ్లు దెబ్బతినగా.. వీటికి తక్షణ సాయంగా రూ.12.99 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధులను నేరుగా బాధిత కుటుంబాల బ్యాంక్ ఖాతాలో జమ చేయనున్నారు. ఈగా.. అక్టోబర్ 27 నుంచి 30 వరకు వరుసగా నాలుగు రోజులు రాష్ట్రంలోని 16 జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. వరంగల్, హన్మకొండ, వికారాబాద్, వనపర్తి, రంగారెడ్డి, కరీంనగర్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, ములుగు, మహబూబాబాద్, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ జిల్లాలు భారీ వర్షాలకు తీవ్రంగా ప్రభావితమైన విషయం తెలిసిందే.

# మీ ఆరోగ్యం - మీ చూపు మా బాధ్యత

### నేడు ఉచిత కంటి శిబిరం ఏర్పాటు

### హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి శిబిరం



**తొర్రూరు ప్రతినిధి,నవంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్):** మనం ఏ పని చేయాలన్నా కంటి చూపు అవసరం. మీ ఆరోగ్యం మీ చూపు మా బాధ్యత అంటున్నారు శంకర్ కంటి ఆసుపత్రి జిల్లా అందత్వ నివారణ సంస్థ మరియు హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న కంటి ఉచిత వైద్య శిబిరం నేడు ఉదయం9 గంటల నుండి పగలు 1.00వరకు జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని బాసరత్ ఫంక్షన్ హాల్ లో ఈ శిబిరం నిర్వహించబడుతుంది. పాలకుర్తి మండల పరిషర గ్రామాల ప్రజలందరికీ ఇది గొప్ప అవకాశం,శుభవార్త అని చెప్పవచ్చు.ఈ శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు చేయబడతాయి. చూపులో లోపం ఉన్నవారికి చూపు మెరుగుపడే విధంగా ఆపరేషన్ చేసి, ఐ.ఓ.ఎల్ అమర్చబడుతుంది.కంటి ఆపరేషన్ చేయించుకునే వారికి భోజనం, వసతి అన్నీ శంకర కంటి ఆసుపత్రి ద్వారా ఉచితంగా కల్పించబడతాయి.ఈ శిబిరానికి వచ్చే పెద్దలు, వృద్ధులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలు, కుటుంబ సభ్యుల ఫోన్ నంబర్, మరియు వాడుతున్న మందులు వెంట తీసుకురావాలని నిర్వాహకులు కోరుతున్నారు.మీ ఆరోగ్యం.. మీ చూపు.. మా బాధ్యత అంటున్నారు. ఈ సదా అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోండి.




# అశోక్ నగర్‌కు ఇళ్ల రిజిస్ట్రేషన్ కరువు....

- ఇళ్ల నమోదు పక్రియ (రిజిస్ట్రేషన్) ఇంకేప్పుడు
- అశోక్ నగర్ గ్రామస్తులు ఆవేదన...
- అశోక్ నగర్‌లో ఎందుకు రిజిస్ట్రేషన్లు కావడం లేదు
- అశోక్ నగర్ గ్రామంలో ఉండడమే గ్రామస్తులు తప్పా...
- పాకాల చెరువు కింద భూములకు పట్టాలుండవు
- అశోక్నగర్ గ్రామంలో ఇళ్లకు పట్టాలుండవు

**నర్సంపేట నవంబర్ 11(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట నియోజకవర్గానికి అతి సమీపంలో ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న అశోక్ నగర్ గ్రామం నియోజకవర్ వర్గం స్థాయిలోనే పెద్దదైనటువంటి గ్రామం అశోక్ నగర్, పాకాల సరస్సు అతి సమీపంలో ఉన్నటువంటి గ్రామం, ఏండ్ల తరబడి ఇక్కడ నివసిస్తున్న అశోక్ నగర్ గ్రామస్తులు ఇక్కడ కట్టుకున్న ఇళ్లకు రిజిస్ట్రేషన్లు లేవు, పట్టనానికి దగ్గరగా ఉన్న కూడా ఎందుకు ఈ ఇబ్బందులు, గ్రామంలో చాలా మంది అప్పుల పాలయి కూడా ఇల్లు కట్టుకుని ఇబ్బందులు పడుతున్న కూడా ఏ ప్రభుత్వము కూడా పట్టించుకోవడం లేదు, ప్రభుత్వ పట్టాలు ఉన్నటువంటి ఇల్లులు లేవు, ప్రభుత్వ పట్టాలు ఉన్నటువంటి పోలాలు లేవు, చేలకలు లేవు ఎందుకు ఈ గ్రామా ప్రజలకు ఇన్ని కష్టాలు అశోక్ నగర్ గ్రామంలో నివసించడమే ఈ గ్రామస్తులు చేసిన తప్పున,మండల ప్రభుత్వ అధికారులు,లేదా ప్రభుత్వం జిల్లా అధికారులు వెంటనే ఈ విషయాన్ని పరిశీలించి అశోక్ నగర్ గ్రామంలో ఉన్నటువంటి ఇళ్లకు రిజిస్ట్రేషన్ చేసే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామంలో ఉన్న అర్హత గల ఇల్లులకు పట్టాలు ఇప్పించి రిజిస్ట్రేషన్ చేసే విదంగా సౌకర్యం కల్పించాలని గ్రామ ప్రజలు, పెద్దలు కోరుకుంటున్నారు.



అశోక్ నగర్ గ్రామం


# రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

### అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి

### సిసిఐ పత్తి కొనుగోలు, ధాన్య కొనుగోలు కేంద్రాలు తనిఖీ







**కల్లూరు, నవంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్) :** రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పత్తి, ధాన్య కొనుగోళ్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం కల్లూరు, తల్లాడ మండలాల్లో అదనపు కలెక్టర్ పర్యటించి సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలు, ధాన్య కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి, కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, తల్లాడ మండల కేంద్రంలో సిసిఐ చే ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. పత్తి కొనుగోళ్లను పరిశీలించి, ట్యాబ్ ఎంట్రీ, పంట నమోదులను తనిఖీ చేశారు. కొనుగోలుకు వచ్చిన పత్తిని తేమ యంత్రంతో తేమ శాతం పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు రైతులకు సహకరించి, కొనుగోలు ప్రక్రియ సజావుగా చేపట్టాలన్నారు. తల్లాడ లోని వెంకట పద్మావతి రైస్ మిల్ ను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ధాన్యం దిగుమతి, ట్రక్ షీట్ల నమోదును పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే అన్లోడ్ చేసుకోవాలని మిల్లర్ కు సూచించారు. అదనపు కలెక్టర్ తన పర్యటనలో తల్లాడ మండలంలోని నూతనకల్, రంగంబంజర, కల్లూరు మండలంలోని లింగాల, పుల్లయ్య బంజర గ్రామాల్లో ఏర్పాటుచేసిన ధాన్య కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి, కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రోజుకు ఎంతమేర ధాన్యం కేంద్రాలకు వస్తున్నది, ఎంతమేర రవాణా చేస్తున్నది, రైతులకు కల్పిస్తున్న వసతుల గురించి ఆరా తీశారు. రైతులతో మాట్లాడి, కొనుగోళ్లలో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. తేమ శాతం చూసుకొని కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకొని రావాలని రైతులను కోరారు. అధికారులు రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాబ్ ఎంట్రీ వెంట వెంటనే చేపట్టాలని, రైతులకు వారి ధాన్యము మొత్తం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీలత, అధికారులు తదితరులు ఉన్నారు.

# స్వామియే శరణం" నినాదాలతో మార్మోగిన రామాలయం

### పెద్దతండ రామ మందిరంలో భక్తి పర్వం - రామగిరి నాగరాజు కుటుంబం భిక్ష అన్నదానంతో సేవా స్ఫూర్తి చాటారు.

### వేదమంత్రాల నడుమ స్వాములకు పూజ, అన్నదానంతో ఆలయం ఆధ్యాత్మిక శోభ

### "స్వామియే శరణం" నినాదాలతో మార్మోగిన రామాలయం - భక్తులు ఉల్లాసంగా పాల్గొన్న కార్యక్రమం.





**మహబూబాబాద్ జిల్లా కురవి నవంబర్ 11(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండలం పెద్ద తండా శ్రీరామ మందిరంలో మంగళవారం భక్తి భావంతో భిక్ష అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ పుణ్య కార్యక్రమాన్ని బయ్యారం వాస్తవ్యులు రామగిరి నాగరాజు కుటుంబ సభ్యులు ఆధ్యాత్మిక శ్రద్ధతో నిర్వహించారు. ముందుగా ఆలయ ప్రధానార్చకులు ఆరిపాక సతీష్ ఆచార్యులు వేదమంత్రాల మధ్య శ్రీరాముని పాదసేవలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, రామగిరి నాగరాజు కుటుంబం పేరుమీద అర్చన నిర్వహించారు. అనంతరం నాగరాజు స్వయంగా స్వాములందరికీ భిక్ష అన్నదానం సమర్పించారు. స్వాములు తృప్తిగా భోజనం చేసి, వారి కుటుంబానికి ఘనంగా ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలగాలని దీవించారు. "స్వామియే శరణం అయ్యప్పా, స్వామియే శరణం అంజనేయ, స్వామియే శరణం శివయ్య" అనే శరణ ఘోషలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. భక్తజనులు భాగస్వా ములై ఆధ్యాత్మిక స్ఫూర్తిని పొందారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఆరిపాక సతీష్ ఆచార్యులు మాట్లాడుతూ ు "ఇలాంటి భక్తిపూర్వక సేవలు ప్రతి సంవత్సరం కొనసాగాలని, దేవుని అనుగ్రహంతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని" ఆకాంక్షించారు.

# సిఐటియు కురవి మండల సభ్యుడుగా "రమేష్ నాయక్"



**కొరవి నవంబర్ 11(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండలం సిఐటియు కార్యాలయంలో జిల్లా నాయకులు ఆధ్వర్యంలో మండల సభ్యుడిగా ఎన్నుకోవడం జరిగింది.పొలం పల్లి తండా గ్రామపంచాయతీ కారోబార్గా విధులు నిర్వహిస్తున్న గుగులోత్ రమేష్ నాయక్ ను తను గతంలో గ్రామపంచాయతీ కార్మికులు 45 రోజుల సమ్మె చేసిన సమయంలో చురుకైన పనితనంతో ఎదిరించే తత్వంతో ముందుకు సాగి తన వంతు సహాయ సహృతులు సంఘానికి అందించి అన్నివేళలా అందుబాటులో ఉంటూ ఎలాంటి మీటింగ్ లైనా ఎలాంటి కార్యక్రమాలైనా ఎక్కడ ధర్నా కార్యక్రమం జరిగిన ఎలాంటి సమ్మె నైనా ధైర్యంతో తనదైన రీతిలో చురుగ్గా పనిచేస్తూ ఉండంగా జిల్లా కమిటీ వారు తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ తరపున మండల సోషల్ మీడియా కన్వీనర్ గా ఉండగా అదేవిధంగా అలుపెరగని పోరాటంతో ముందుకు వెళుతున్న తన స్వభావాన్ని గుర్తించి సిఐటియు మండల సభ్యుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రమేష్ నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇలాంటి బాధ్యతలు అప్పగించినందుకు సంఘానికి అన్నివేళలా అందుబాటులో ఉంటానని నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని హామీ ఇస్తూ నా నియమకానికి ప్రోత్సహించిన సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, కురవి మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ మండల కార్యదర్శి ఎం లచ్చన్న ,విష్ణు, శ్రీను, బ్రహ్మంగారికి నా నియమకానికి సహకరించిన తోటి కార్మికులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# స్టేట్ లెవెల్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో ప్రతిభ కనబర్చిన చింతపల్లి విద్యార్థులు



**సిరోల్ నవంబర్ 11 (పి.సి.డబ్ల్యూ న్యూస్):** 69 వ స్టేట్ లెవెల్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ లో నవంబరు 4-6 తేదీలలో మల్లాఖంబ్ పోటీలు (అండర్-14,అండర్-17)బాల బాలికలు విభాగం లో జరిగాయి.ఈ పోటీలకు సీరోల్ మండలం, జడ్పీహెచ్ఎస్,చింతపల్లి నుండి ఫిజికల్ డైరెక్టర్ బి. జ్యోతి అధ్యక్షతన 8 మంది విద్యార్థులు పాల్గొని మంచి ప్రతిభను కనబరిచారు. ఈ పోటీలలో పాల్గొన్న విక్రమ్ జీవన్, వినయ్ ,మమత ,దీప్తిక, భార్గవి అంజి,అక్షయ లను జడ్పీహెచ్ఎస్ చింతపల్లి ప్రధానోపాధ్యాయులు బి, శంకర్ నాయక్ ప్రశంసా పత్రాలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, వజ్రకుమారి, జయసుధ, నాగరాణి, ప్రదీప్ ,మాధవ్, సత్తార్, విద్యార్థుల తల్లిదండ్రులు ,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# నెహ్రూ సెంటర్లో బాంబ్ స్క్వాడ్ బృందం సహకారంతో విస్తృత తనిఖీలు



**మహబూబాబాద్ నవంబర్11 (పి.సి.డబ్ల్యూ న్యూస్):** కేంద్ర హెూం శాఖ దేశవ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో, మహబూబాబాద్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామ్నాథ్ కేకన్,ఆదేశాల మేరకు జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్స్ పరిధిలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేశారు.మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రద్దీ ప్రాంతాలైన రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ నెహ్రూ సెంటర్ పరిసరాల్లో బాంబ్ స్క్వాడ్ బృందం సహకారంతో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ప్రజలకు ఏమైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించిన పక్షంలో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రత, శాంతి భద్రతలు కాపాడడం పోలీసు విభాగం ప్రధాన బాధ్యతగా పేర్కొన్నారు.ఈ తనిఖీల్లో ట్రాఫిక్ ఎస్ఐ అరుణ్ కుమార్, టౌన్ ఎస్ ఐ అలీం, సిబ్బంది మరియు బాంబ్ స్క్వాడ్ సభ్యులు పిసి లు రామయ్య, యాకయ్య, మురళీ, డాగ్ హ్యాండ్లర్ లు పాల్గొన్నారు.

# హనుమకొండ జేఎన్ఎస్‌లో రెండో రోజు ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ







**హన్మకొండ,నవంబర్11 (పి.సి.డబ్ల్యూ న్యూస్):** హనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ మంగళవారం రెండో రోజు కొనసాగింది. ఆర్మీ నియామకాలలో భాగంగా ఆర్మీ అధికారులు రిక్రూట్మెంట్ కు హాజరైన అభ్యర్థులకు రన్నింగ్, ఫిజికల్ ఫిట్నెస్ పరీక్షలు నిర్వహించారు. నిజామా బాద్ మెదక్ సంగారెడ్డి రంగారెడ్డి జిల్లాలకు చెందిన అభ్యర్థులు ఆర్మీ నిర్వహించిన పరీక్షలో 800 మంది ఉత్తీర్ణులు కాగా ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ లో 562 మంది అభ్యర్థులు హాజరయ్యారు. హాజరైన అభ్యర్థులకు ఆర్మీ అధికారులు రన్నింగ్, ఫిజికల్ ఫిట్నెస్ పరీక్షలను నిర్వహించారు. అదే విధంగా సోమవారం రన్నింగ్, ఫిజికల్ ఫిట్నెస్ పరీక్షలో పాల్గొన్న అభ్యర్థులకు ఆర్మీ అధికారులు మెడికల్ ఎగ్జామినేషన్ చేశారు.

# మౌలానా ఆజాద్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్



**కరీంనగర్ నవంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్):** స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి విద్యా శాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపునిచ్చారు. మంగళవారం మౌలానా ఆజాద్ 136వ జయంతి సందర్భంగా కరీంనగర్ రూరల్ మండలం మగ్దూంపూర్ లోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలుర-3, బొమ్మకల్ బాలుర-1 ఆశ్రమ పాఠశాలలలో నిర్వహించిన జాతీయ విద్యా దినోత్సవ వేడుకల్లో గులాం అహ్మద్ హుస్సేన్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆమహనీయునికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ మాట్లాడుతూ అబుల్ కలామ్ జయంతి రోజున జరుపుకునే జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆ రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న వారందరికీ శుభాభినందనలు తెలియజేశారు. మనిషికి మూలం చదువేనని బాల్యదశలోనే చదువును వంట పట్టుకుని చదివితే ఉజ్వల భవిష్యత్తు సహకారం అవుతుందని చెప్పారు. మైనారిటీ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు డాక్టర్లు ఇంజనీర్లుగా పారామెడికల్ కోర్సుల్లో ఉన్నత విద్యావంతులుగా రాణిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదువుతూ తల్లిదండ్రుల కలలను సాకారం చేయడంతో పాటు చదువుకున్న పాఠశాల పేరును ఉపాధ్యాయుల పేరును నిలబెట్టాలని, దేశ సేవకై ఐఏఎస్ ఐపీఎస్ అధికారులుగా, ప్రత్యక్ష రాజకీయాల్లోనూ రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు చెడు వ్యసనాల వైపు అలవాటు పడకూడదన్నారు. ప్రస్తుత సమాజంలో రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం మాట్లాడే కుల, మతపరమైన అంశాలను విద్యార్థులు పరిగణలోకి తీసుకోవద్దని, కుల మతాల కతీతంగా ఉన్నతమైన లక్ష్యంతో చదువును కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. మాగ్దూంపూర్ మైనార్టీ ఓకేషనల్ కళాశాల నుంచి వివిధ మల్టీ నేషనల్ కంపెనీలలో ఉన్నత ఉద్యోగాలు సాధించడం అభినందనీయమని కళాశాల అధ్యాపకులకు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ మైనారిటీ గురుకులాలకు విరివిగా నిధులు అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, గురుకులాల వ్యూహ కర్తలైన ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీకి, అసెంబ్లీ పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీలకు, సమర్థవంతంగా గురుకులాలను నిర్వహిస్తున్న ప్రతిభా శీలి మైనార్టీ గురుకులాల సెక్రటరీ షఫీ ఉల్లాకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు నాటికలు అలరించాయి. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆరిఫ్ అహ్మద్, కళాశాల ప్రిన్సిపల్స్ చంద్రమోహన్, మహేశ్, విజిలెన్స్ అధికారులు అక్రమ్ పాషా, ఇంతియాజ్ అలీ, అకాడమీ కోఆర్డినేటర్ మేరాజ్, వార్డెన్ లు సైఫ్ఉద్దీన్, ఉస్మాన్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి వేడుకలు...





**కరీంనగర్ టౌన్ నవంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్):** భారత రత్న, భారతదేశపు మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ గారి 137వ జయంతి సందర్భంగా కరీంనగర్ బైపాస్ ఫ్లైఓవర్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమాన్ని మాజీ ఎంపీటీసీ మహమ్మద్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ మహమ్మద్ తాజుద్దీన్, గొండటి శ్రీనివాసరెడ్డి, పాషా, మెహరాజ్, లైఖ్ మొహమ్మద్, అబ్దుల్ బారి, బషీర్, షహీనావాజ్, రమేష్, అజీమ్, జిల్కర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ గారి సేవలను స్మరించుకుంటూ, దేశానికి ఆయన అందించిన విద్యా ప్రాధాన్యతను గుర్తుచేసుకున్నారు.

## అక్రమంగా మట్టి తోలుతున్న టిప్పర్ సీజ్

**కల్లూరు, నవంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మైనింగ్ అధికారుల అనుమతి లేకుండా మండల పరిధిలోని వెన్నవల్లిగుట్ట నుంచి అక్రమంగా గ్రావెల్ రవాణా చేస్తున్న ఏపి 05 టిఈ 0239 నెంబర్ గల టిప్పర్ ను సీజ్ చేసినట్లు ఎస్ఐ డి. హరిత తెలిపారు. మంగళవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం డ్రైవర్, ఓనర్ దొడ్డి రాజేష్ దుద్దుకూరు గ్రామం దేవరపల్లి మండలం, పశ్చిమగోదావరి జిల్లా వాసిగా పేర్కొన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తోలుతున్న ఏపి 05 టిఈ 0239 టిప్పర్ లో సుమారు 30 టన్నుల గ్రావెల్ తో సహా సీజ్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎస్ఐఆర్ పై రాజకీయ పార్టీల ప్రతి నిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం



**హన్మకొండ, నవంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :**2002 సంవత్సరంలో నమోదైన ఓటర్ల జాబితాను ప్రస్తుతం (2025) ఉన్న ఓటర్లతో పాటు వారి సంతానంలో ఉన్న ఓటర్లను స్పెషల్ ఎంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) లో సరి పోల్చడం జరుగుతుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఆర్డీవోలు, ఈఆర్వోలు, అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధులతో రానున్న రోజుల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) పై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా కొత్త ఓటర్లను నమోదు చేయడం, చనిపోయిన ఓటర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించడం, ఓటర్ల జాబితాలో ఓటర్ల వ్యక్తిగత వివరాల్లో అవసరమైన సవరణలు చేయడం జరుగుతుందన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సజావుగా సాగాలంటే బూత్ లెవెల్ అధికారుల తో పాటు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతి నిధులు సూచించే బూత్ లెవెల్ ఏజెంట్ల ఆవశ్యకత ఉందన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్ల నిర్ణీత జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులు అంద జేయాలని కోరారు. ఈ సమావేశంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు, ఈఆర్వోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ.వి. శ్రీనివాసరావు, రావు అమరేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కుసుమ శ్యాంసుందర్, సయ్యద్ ఫైజుల్లా, నాగవెల్లి రజనీకాంత్, బి. ప్రవీణ్ కుమార్, ఎండి.నేహాల్, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న న్యాయమూర్తులకు ఘనంగా వీడ్కోలు...



**కరీంనగర్,నవంబర్11(పీసీడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బదిలీ ఐ ప్రమోషన్ పై వెళుతున్న జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ వెంకటేశ్, ప్రిన్సిపాల్ సబ్ జడ్జి శ్రీలేఖ లను ఘనంగా సన్మానించి వీడ్కోలు తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజు ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ ల ఆధ్వర్యంలో కార్యవర్గం జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవాసదన్ భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమం లో న్యాయమూర్తులను మెమొంటో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ వేడుకలు సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ శివ కుమార్ పాల్గొని మాట్లాడుతూ బదిలీపై ప్రమోషన్ గా అదనపు న్యాయమూర్తులు గా వెలు తున్న శుభాకాంక్షలు తెలుపుతూ, తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ జిల్లాకు ఎంతో మంచి గుర్తింపు ఉందని తెలిపారు. న్యాయమూర్తులు వెంకటేశ్ , శ్రీలేఖ లు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా నుండి వెళుతున్నాడు బాధగా ఉందని, ప్రమోషన్ పై వెళుతున్నాడు సంతోషంగా ఉందని తెలిపారు. ఇక్కడ వృత్తిపరంగా తమాకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని, కేసుల విషయంలో సహకరించిన న్యాయవాదులకు ధన్యవాదాలు తెలిపారు. అద్యక్షులు నాగరాజు,సీనియర్ న్యాయవాదులు కుసుంబ కృష్ణ రావు, కొరివి వేణు గోపాల్, బాస సత్యనారాయణ, గట్టయ్య మాట్లాడుతూ భవిష్యత్తు లో బదిలీ పై వెళుతున్న న్యాయమూర్తులు తిరిగి కరీంనగర్ జిల్లా ప్రమోషన్ పై రావాలని, వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు వెంకటేష్ సాధన, నీరజా, కవిత, విక్రమ్, మెజిస్ట్రేట్లు, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్, మహిళ న్యాయవాదులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ రోడ్డుపై చెత్త ఏంది కమిషనర్ సారు...

- ఆర్అండ్బి రోడ్ల పై చెత్త...దుర్వసనతో ప్రయాణికులు ఇంబ్బందులు
- ఆర్అండ్బి అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు
- రోడ్డు పై చెత్త వేస్తున్న కనపడడం లేదా...



**నర్సంపేట నవంబర్ 11(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట నియోజకవర్గం లోని నర్సంపేట నుండి అశోక్ నగర్ వెళ్తున్న క్రమంలో దామెర చెరువు దాటిన తర్వాత నర్సంపేటలో మున్సిపాలిటీ చెత్త మొత్తం రోడ్డు మీద వేస్తూ ప్రయాణికులు ఇంబ్బందులు కలిగిస్తున్నారు. రోడ్డు పై ప్రమాదాలు జరిగే విధంగా చేస్తున్నారు. అటువైపు రోడ్డు పై వెళ్తున్న ప్రయాణికులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. నర్సంపేట కమిషన్ సారు పట్టించుకోవడం లేదు. రోడ్ల మరియు భవనాలు శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. జిల్లా అధికారులు పట్టించుకొని ప్రయాణికులకు ఎటువంటి ఇంబ్బందులు లేకుండా చేయాలనీ వారు కోరారు. నర్సంపేట నుండి వస్తున్నా చెత్తను ప్రభుత్వం డంపింగ్ యాడ్ లోపలనే వేసే విదంగా చర్యలు తీసుకోవాలి అన్నారు.

## ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్






**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ నెలవారీ తనిఖీ చేశారు. ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సైరన్ మొగుతున్నది పరిశీలించారు. భద్రతా సిబ్బంది షిఫ్ట ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. మొదటి అంతస్తు ఆవరణలో నీరు నిల్వకుండా చేపడుతున్న పనులు పరిశీలించారు. భద్రతాపరంగా ఎలాంటి లోపాలు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, ఎన్నికల డిటి అన్సారీ, ఆర్ అండ్ బి ఏఇ లలిత, అధికారులు తదితరులు ఉన్నారు.

## విద్య ద్వారా పేదరికం నుంచి శాశ్వతంగా విముక్తి : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- జాతీయ విద్యా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :** విద్య ద్వారానే పేదరికం నుంచి శాశ్వత విముక్తి లభిస్తుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. స్వాతంత్రం వచ్చిన తరువాత మొట్ట మొదటి నెహ్రూ నాయకత్వంలోని క్యాబినెట్ లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారని, ఆయన పుట్టినరోజు సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు. హిందీ, అరబిక్, బెంగాలీ, ఇంగ్లీష్ భాషలలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పండితుడని, 11 సంవత్సరాల పాటు విద్యాశాఖ మంత్రిగా పని చేశారని, దేశంలోని అన్ని వర్గాల ప్రజలు చదువుకోవాలని ఆశయంతో కులమత బేధాలు లేకుండా పని చేశారని అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలను గుర్తించిన ప్రభుత్వం 1992 లో భారతరత్న అవార్డు అందజేసి గౌరవించిందని కలెక్టర్ అన్నారు. పేదరికం విద్యతో మాత్రమే దూరమవుతుందని భావించి ప్రతి పేదవాడికి విద్య అందే దిశగా చర్యలు తీసుకున్నారని అన్నారు. వ్యక్తిగతంగా మతపరమైన సంప్రదాయాలు పాటిస్తూ మనమంతా భారతదేశంలో భాగమని తెలిపారని అన్నారు. మన రాష్ట్రంలో ప్రభుత్వం మైనారిటీ విద్యపై దృష్టి పెడుతూ గురుకులాలను ఏర్పాటు చేసిందని, ప్రత్యేకంగా మైనారిటీ బాలికల విద్యపై దృష్టి సారించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇక్కడ అన్ని కులాలు వర్గాల వారు కలిసి చదువుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, జిల్లా మైనార్టీ శాఖ అధికారి ముజాహిద్, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# సాహిత్య శిఖరం అందెశ్రీకి జర్నలిస్టుల నివాళి

**ఖమ్మంలో అందెశ్రీకి టిజేఎఫ్ ఘన నివాళులు**

**తెలంగాణ గేయ రచయిత అందెశ్రీ మరణం యావత్తు తెలంగాణ ప్రజానీకానికి తీరనిలోటు**

**తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు అందెశ్రీ**

**తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నెబోయిన సాంబశివరావు**





**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రజాకవి, తెలంగాణ గేయ రచయిత అందశ్రీ అకాల మరణం యావత్తు తెలంగాణ ప్రజానికానికి తీరని లోటని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావులు అన్నారు. ఖమ్మం నగరంలోని మయూరి సెంటర్లో గల అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రజాకవి అందెశ్రీ చిత్ర పటానికి జర్నలిస్టులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అమరహై అందెశ్రీ, జోహార్ అందెశ్రీ అంటూ జర్నలిస్టులు ముక్తకంఠంతో నినాదాలతో నినదించారు. ఈ సందర్భంగా చిర్రా రవి, సాంబశివరావులు మాట్లాడుతూ.. నిరక్షరాసుడు అయినప్పటికీ ఉర్రూతలూగించే తెలంగాణ ఉద్యమ పాటలు, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల గేయాలు రచించి తెలంగాణ స్వరాష్ట్ర మలిదశ ఉద్యమంలో అందెశ్రీ మూలస్తంభంగా నిలిచారని కొనియాడారు. అందెశ్రీ పాటలను గుర్తించిన నేటి తెలంగాణ ప్రభుత్వం జయ జయహే తెలంగాణ గీతాన్ని తెలంగాణ జాతీయ గేయంగా గుర్తింపునిచ్చి పురస్కారం అందించడం అభినందనీయమన్నారు. అలాంటి మహాకవి అందెశ్రీ నేడు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని, ఆయన ఆశయాలను, పోరాట స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. నివాళులు అర్పించిన వారిలో టీజేఎఫ్ జిల్లా నాయకులు రాంశెట్టి విజేత, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, వనం నాగయ్య, మందుల ఉపేందర్, కలవకొలను హారీష్ రాజు, మందటి వెంకటరమణ, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, టిఎస్ చక్రవర్తి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, జిల్లా నాయకులు తిరుపతిరావు, హుస్సేన్, గోవింద్, దూసరి కళ్యాణ్, సాయి, సుధాకర్, గణేష్, యాదగిరి, నల్లమోతు శ్రీనివాస్, ఉపేందర్, వంగూరి ఈశ్వరి, వుల్లోజు రమేష్, శ్రీధర్, నరేష్, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, దండాల ప్రభాకర్ రెడ్డి, మందా వెంకటేశ్వర్లు, శంకర్, మనోజ్, కొండలు, సతీష్, హరి, బాబు, రాజు, పెంటి వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

**- అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూల మాలలు వేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**



**హన్మకొండ, నవంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జాతీయ విద్యా దినోత్సవం, స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి రోజైన నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రి అయిన మౌలానా అబుల్ కలామ్ దేశంలో విద్యాభి వృద్ధికి బాటలు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కె.ఎ. గౌస్ హైదర్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కుంభ కోణం

**నకిలీ రైతుల పేర్లపై రూ..2.10 కోట్లు స్వాహా**

**ప్రధాన నిందితుడి ఆస్తులు జప్తు**






**హన్మకొండ, నవంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :**ప్రస్తుత కేసులో ప్రధాన నిందితుడు బెజ్జం కి శ్రీనివాస్ రబీ సీజన్ సమయంలో బండ లలిత తో పరిచయం ఏర్పరచు కొని, ఆమెతో పాటు ట్యాబ్ ఆపరేటర్ చరణ్ సింగ్ సహకారంతో నకిలీ పంట వివరాలు నమోదు చేసి, ప్రభుత్వ నిధులను అక్రమంగా పొందినట్లు దర్యాప్తులో వెల్లడైంది.ఇద్దరు (బండ లలిత, చరణ్ సింగ్) ఒక్కో క్వింటాకు రూ.120/- చొప్పున కమీషన్, బెజ్జంకి శ్రీనివాస్ ఒక్కో క్వింటాకు రూ.500/- బోనస్, రూ.50/- మిల్లింగ్ చార్జీ రూపంలో లాభం పొందేలా ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. మొత్తం 8,049 క్వింటాళ్లపై రూ. 2.10 కోట్లు విలువైన నిధులు అక్రమంగా పొందినట్లు తేలింది. ఇందులో భాగంగా బెజ్జంకి శ్రీనివాస్ తన కుటుంబ సభ్యులు మరియు బంధువులు 12 మందిని నకిలీ రైతులుగా చూపించి, శాయంపేట మండల పరిధిలోని 278 ఎకరాల ప్రభుత్వ పోడు భూమిలో వరి పంట పండించినట్లు తప్పుడు వివరాలు సమర్పించాడు. టోకెన్ బుక్స్ నకిలీ గా వ్రాసి, మండల ఏ ఈ ఓ, ఏ ఓ లాగిన్ ఐ డి ల ద్వారా నకిలీ ఎంట్రీలు చేశాడు.దాంతో ప్రభుత్వ కార్పొరేషన్ నిధి నుండి ఈ నకిలీ రైతుల 12 మంది అకౌంట్లలో రూ.1.86 కోట్లు, అదనంగా బండ లలిత, చరణ్ సింగ్, బండ రజినీకర్ రెడ్డి అకౌంట్లలో రూ.24 లక్షలు జమ అయ్యాయి. మొత్తం 15 మంది పేర్లపై 314 ఎకరాలకు, 9,100 క్వింటాళ్లకు గాను రూ.2.10 కోట్లు మోసపూరితంగా పొందినట్లు నిర్ధారణ అయింది. **నిందితుల లాభం ఇలా ఉంది:** బండ లలిత, చరణ్ సింగ్ ు ఒక్కో క్వింటాకు రూ.120 చొప్పున మొత్తం రూ.10.92 లక్షలుబెజ్జంకి శ్రీనివాస్ ు బోనస్ రూ.500 చొప్పున రూ.45 లక్షలు, మిల్లింగ్ చార్జ్ రూ.50 చొప్పున రూ.4.5 లక్షలుతర్వాత బెజ్జంకి శ్రీనివాస్ రూ.1.32 కోట్లు డ్రా చేసి, అందులో భాగంగా రూ.32 లక్షలు (రిజిస్ట్రేషన్ ఖర్చులతో కలిపి) వెచ్చించి కమలాపూర్ మండలం, పంగిడిపల్లి గ్రామం, సర్వే నం.25/Fలో ఒక ఎకరం భూమి తన కుమారులు బెజ్జంకి పున్నం చారి, బెజ్జంకి శివ కుమార్ పేర్లపై కొనుగోలు చేశాడు.రూ.8 లక్షలు వెచ్చించి టాటా నిక్సన్ (TS08 JR 2471) కారు కొనుగోలు చేశాడు.రూ.1.06 కోట్లు ఖర్చు చేసి గత సీజన్ మరియు ప్రస్తుత సీజన్ షార్టేజ్ ధాన్యం కొనుగోలు చేశాడు.లారీ ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్ సుదాటి రాజేశ్వర్ రావు రూ.4 లక్షలు సివిల్ సప్లై డిపార్ట్‌మెంట్‌కు తిరిగి చెల్లించాడు.దర్యాప్తు సమయంలో రూ.54 లక్షలు నిందితుల బ్యాంక్ అకౌంట్లలో ఫ్రీజ్ చేయబడ్డాయి. అదనంగా రూ.9.50 లక్షల నగదు,రూ.32 లక్షల విలువైన భూమి పత్రాలు స్వాధీనం చేయబడ్డాయి.దర్యాప్తు లో భాగంగా మొత్తం రూ.1,07,84,134/- విలువైన ఆస్తులు మరియు నగదు స్వాధీనం చేయడం జరిగింది.

# రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**● తహసీల్దార్లు, ఆర్డీవోలను ఆదేశించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**





**హన్మకొండ, నవంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :**రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తహసీల్దార్లు, ఆర్డీవో లను ఆదేశించారు మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అన్ని మండలాల తహసిల్దార్ల తో రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యల నిమిత్తం వీడియో కాన్ఫరెన్స్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవడంతో పాటు సాదాబైనామా దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులు ప్రతిరోజు ప్రతి మండలం నుండి కనీసం 50 దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. సాదాబైనామా దరఖాస్తులను కూడా పరిష్కార నిమిత్తం ఆర్డీవో లకు ఆన్లైన్ ద్వారా పంపించాలని తహసిల్దార్లను ఆదేశించారు. తహసిల్దారుల నుండి వచ్చిన సాదా బైనామా దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఆర్డీవోలను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, కలెక్టరేట్ అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి





**అభ్యసన ఫలితాల సాధనే ధ్యేయంగా పనిచేద్దాం**

**మన జిల్లాను అగ్రస్థానంలో నిలుపుదాం**

**జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని, జిల్లా అకాడమిక్ అధికారి, మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి**

**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :** నూతనముగా ప్రమోషన్ పొంది శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయ శిక్షణా కేంద్రాలను జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని ఆకస్మికంగా సందర్శించారు. 2025 సంవత్సరములో నూతనముగా పదోన్నతి పొందినటువంటి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు, 2025 వేసవికాలంలో జరిగిన శిక్షణకు హాజరుకాని ఉపాధ్యాయులకు రెండు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం రెండు సెంటర్స్ లలో మంగళవారం ప్రారంభించటం జరిగింది. స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్, స్కూల్ అసిస్టెంట్ బయోలాజికల్ సైన్స్, స్కూల్ అసిస్టెంట్ గణితములకు ఖమ్మం జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశిక్షణ సంస్థ (డైట్) శిక్షణ తరగతులను పరిశీలించిన తర్వాత జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. పదోన్నతి పొంది ఉన్నత పాఠశాలలకు వచ్చిన తర్వాత 6 నుంచి 10వ తరగతి పాఠ్యపుస్తకాలు, పాఠ్యపుస్తకాల నేపథ్యంపై అవగాహన పొందుతూ వాటిలో ఉన్నటువంటి కృత్యాల ఆధారంగా, ఎలా కృత్యాధార బోధన చేయాలో రిసోర్స్ పర్సన్లు తగిన రీతిలో మెళకువలు వివరిస్తారు. భాగస్వామ్య పద్ధతిలో అందరూ పాల్గొని ఈ శిక్షణను విజయవంతం చేయాలని కోరారు. నూతనంగా పదోన్నతి పొందిన ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ సాంఘిక శాస్త్రము ఉపాధ్యాయులకు శాంతినగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిక్షణ తరగతులు ప్రారంభం అయినాయి. ఈ శిక్షణ తరగతులను పరిశీలించిన జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్యజైని మాట్లాడుతూ... శిక్షణను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు అభ్యసన ఫలితాలను సాధించడంలో మన జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని కోరారు. ఉన్నత పాఠశాలలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విధను అందించడంలో, అభ్యసన ఫలితాలను సాధించడంలో ఈ శిక్షణ ఉపయోగపడుతుందని శిక్షణ పొందిన టీచర్స్ తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారులు సందర్శించి, ఇచ్చిన గైడ్ లైన్స్ వలన అందరూ అవగతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సేక్టోరియల్ అధికారి రామకృష్ణ, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయ శిక్షణార్థులు, రిసోర్స్ పర్సన్లు, డైట్ కాలేజీ సెంటర్ ఇంచార్జి శ్రీనివాసరావు, శాంతినగర్ స్కూల్ సెంటర్ ఇంచార్జి శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# చిట్యాల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ సంపత్ రావు






**చిట్యాల నవంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో చిట్యాల పోలీస్ స్టేషన్ కు విచ్చేసిన డిఎస్పి సంపత్ రావు గారికి ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చం అందజేసిన. చిట్యాల సిఐ మల్లేష్. ఎస్ఐ శ్రావణ్ కుమార్. మరియు సిబ్బంది. అనంతరం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పి సంపత్ రావు. అన్ని రకాల రికార్డులను తనిఖీ చేశారు ప్రస్తుతం జరుగుతున్న నేరాల పద్ధతులు వివరాలపై ఆరా తీశారు లాకప్ ఆయుధగారం స్టేషన్ పరిసరాల శుభ్రతను పరిశీలించారు వీధి నిర్వహణలో ఎల్లప్పుడూ ఖచ్చితమైన క్రమశిక్షణ మరియు అంకితభావంతో పాటించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలోసీఐ: మల్లేష్ ఎస్ఐలు: శ్రావణ్ కుమార్. హేమ లత (సెకండ్ ఎస్ఐ), ఈశ్వరయ్య (థర్డ్ ఎస్ఐ).హెడ్ కానిస్టేబుల్స్: సురేందర్, చంద్రమౌళి, గిరి.కానిస్టేబుల్స్: సందీప్, అస్లాం జానీ, లాల్ సింగ్, నాగరాజు, సందీప్, క్రాంతి కుమార్, రంజిత్, శ్రీనివాస్.వుమెన్ కానిస్టేబుల్స్: నాగమణి, శ్రావణి, మమత, మమత, లలిత.హొమ్ గార్డ్: రాజయ్య.పాల్గొన్నారు

# కవి రచయిత అందెశ్రీ మరణం ఎంతో బాధాకరం

**- కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నరసింహులు**



**షాద్ నగర్,నవంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :**"తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ జనని జయ కేతనం అని మనందరికీ ఆ పాటను పరిచయం చేసిన గొప్ప రచయిత మంచి మనసున్న అటువంటి వ్యక్తి ఎంతో కష్టపడి ఉన్నత శిఖరాలను నిర్వహించిన కవి రచయిత అందెశ్రీ మరణం చాలా బాధాకరం వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. మాకందరికీ చాలా బాధాకరమైనటువంటి మహర్షి అందెశ్రీ మీకు శతకోటి జోహార్లు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నరసింహులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నారు.

# ప్రజా సంఘాల ఆద్వర్యంలో ప్రజా కవి అందెశ్రీకి ఘనమైన నివాళి

**మహా కవి అందెశ్రీ ఆశయాలను కొనసాగిద్దాం**

**ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ**



**హన్మకొండ, నవంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :**పీడిత ప్రజల విముక్తి కోసం, మానవీయ విలువల సమాజ నిర్మాణం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం రచించి పాడిన మహా కవి ఆశయాలను కొనసాగించాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. వివిధ ప్రజా సంఘాల ఆద్వర్యంలో హనుమకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో మంగళవారం జరిగిన ప్రజా కవి అందెశ్రీ నివాళి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పసితనం లోనే పశువుల కాపరిగా ఎన్నో కష్టాలు పడిన అందెశ్రీ తన కష్టాలతో పాటు, సమాజ కష్టాలపై నిరంతరం ఆలోచించిన అందెశ్రీ సహజ కవిగా, ప్రజా కవిగా ఎన్నో గీతాలను వ్రాసి పాడి ప్రజలను చైతన్యం చేసిన ఘనత వారికి దక్కింది. ప్రాంతీయ రాజకీయ దోపిడీలో ఆగమవుతున్న తెలంగాణ విముక్తి కోసం మలిదశ తెలంగాణ ఉద్యమంలో తను వ్రాసి పాడిన జయ జయహే తెలంగాణ పాట ద్వారా యావత్ తెలంగాణ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తి నింపినారని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తన పాటల ద్వారా కీలక పాత్ర పోషించిన పాఠశాలకు వెళ్లని అందెశ్రీకి కాకతీయ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ఇచ్చి గౌరవించింద ని అలాంటి మహా కవి అందెశ్రీ బాటలో అందరూ పయనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, బి.సి మహాసేన రాష్ట్ర కన్వీనర్ తాడిశెట్టి క్రాంతికుమార్, టిజెఎస్ జిల్లా అధ్యక్షులు న్యాయవాది చిల్ల రాజేంద్రప్రసాద్, రాజ్ మహ్మద్, కొంగ వీరాస్వామి లు మాట్లాడుతూ వలసాంధ్ర దోపిడీ పాలనను అంత మొందించేందుకు ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన అందెశ్రీ కెసిఆర్ దుష్ట పాలన అంతం కోసం కూడా అంతే పోరాటం చేశాడని, ప్రజల పక్షాన నికార్సుగా నిలబడి కలబడిన ధిక్కార స్వరం నేటితరం యువతకు, ఉద్యమకారులకు ఆదర్శం కావాలని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం అందెశ్రీ లాంటి కవులను, కళాకారులను, ఉద్యమ కారులను నిర్లక్ష్యం చేసినప్పటికీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత స్థానం ఇచ్చి గౌరవించిందని అన్నారు. అకాల మరణం చెందిన అందెశ్రీ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు సాయిని నరేందర్, తాడిశెట్టి క్రాంతికుమార్, చిల్ల రాజేంద్రప్రసాద్, కొంగ వీరాస్వామి, రాజ్ మహ్మద్, నేదునూరి రాజమౌళి, చుంచు రాజేందర్, సంఘాని మల్లేశ్వర్, నలిగింటి చంద్రమౌళి, చాపర్తి కుమార్ గాడ్గే, మంద వీరస్వామి, సూరం నిరంజన్ పటేల్, కత్తెరపల్లి దామోదర్, జల్లెల కృష్ణమూర్తి యాదవ్, డేవిడ్, బక్కీ యాదగిరి, అనిశెట్టి సాయితేజ, పి వి చారి, ఎం రఘువీర్, నలబోల అమరేందర్, కొండి కృష్ణ గౌడ్, మామిడి రాఖీ, జె రవీందర్, బి పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన పిల్లవాడిని తల్లిదండ్రులకు అప్పగించిన బస్సుస్టేషన్ మేనేజర్




**తొర్రూరు ప్రతినిధి,నవంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రతినిత్యం ఏదో ఒక ప్రాంతంలో విద్యార్థిని, విద్యార్థులు తప్పిపోతున్నారని వార్తలు వింటూనే ఉన్నాం. తల్లి తిట్టిందని, తండ్రి కొట్టిందని, క్లాసు రూమ్ లో ఉపాధ్యాయుడు చదవలేదని అన్నాడని, హాస్టల్లో భోజనం సరిగాలేదని, ఇలాంటి సాకులతో కష్టపడి కనిపించిన తల్లిదండ్రులను వదిలేసి జల్సాలకు అలవాటు పడిన విద్యార్థులు ఎందరో?. వివరాలలోనికి వెళితే హనుమకొండ నుండి సూర్యాపేటకు వెళ్లే టీ జీ ఎస్ ఆర్ టి సి బస్టాండ్ హనుమకొండలో ఓ విద్యార్థి బస్సు ఎక్కడానికి అనుమానంగా ఉన్న పిల్లవాడిని చూసిన కండక్టర్ ఎటు వెళ్లాలని ప్రశ్నించగా సరైన సమాధానం చెప్పలేదని అన్నారు. తన దగ్గర డబ్బులు లేవని నేను సూర్యాపేటకు వెళ్లాలని చెప్పడంతో ఒక ప్యాసింజర్ తొర్రూరు వరకు టికెట్ తీసుకొని పిల్లవాడికి అందించాడు. పిల్లవాడి పరిస్థితిని గమనించిన బస్సు డ్రైవర్ తోరూర్ బస్టాండ్ లోని స్టేషన్ మేనేజర్ కు సమాచారం ఇవ్వగా బస్టాండ్ లోని సెక్యూరిటీ కి అప్పగించారు పిల్లవాడిని. తొర్రూరుబస్టాండ్ లో పిల్లవాడి పరిస్థితి తెలుసుకొని తప్పిపోయాడని ఆలోచనతో ప్రశ్నలు అడగగా సరైన సమాధానం చెప్పలేదని అన్నారు. చివరకు సెల్ ఫోన్ నెంబర్ ఇవ్వటంతో ఆ నెంబర్ ఆధారంగా ఫోన్ చేయగా తండ్రి తోరూర్ ఆర్టీసీ బస్టాండ్ కు చేరుకున్నారు.పిల్లవాడి తండ్రి దంతాల పల్లికి చెందిన బద్రు తెలిపిన వివరాల ప్రకారం హనుమకొండలోని శని పీటర్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు అని అన్నారు. పిల్లవాడు పేరు బన్నీ ఎందుకు తప్పిపోయి వచ్చావు అని అడిగిన దానికి సరైన సమాధానం చెప్పలేదు. వీరి నుండి తప్పించుకొని తొర్రూర్ బస్టాండ్ నుండి ఖమ్మం బస్సు ఎక్కేందుకు ప్రయత్నించగా బస్టాండ్ సెక్యూరిటీ తిరిగి తీసుకొచ్చి తండ్రి బద్రబస్టాండ్ సెక్యూరిటీ తిరిగి తీసుకొచ్చి తండ్రి బద్రుకు బస్ స్టేషన్ మేనేజర్ మల్లికార్జున్ సమక్షంలో తండ్రికి అప్పగించారు. బస్సులో తప్పిపోతున్న పిల్లవాడి గురించి ఎవరూ పట్టించుకోకపోతే పరిస్థితి ఎలా ఉండేదో ఈరోజు మా పిల్లవాడిని మాకు అప్పగించినందుకు ఎంతో ఆనందంగా ఉందని ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ తో సహా స్టేషన్ మేనేజర్, సహకరించిన ఆర్టీసీ అధికారుల అందరికీ కృతజ్ఞతలు తెలిపాడు తండ్రి.

# ఉద్యోగ సమస్యలను పరిష్కరించాలి

**పెండింగ్‌లో ఉన్న అన్నిరకాల బకాయిలను వెంటనే విడుదల చేయాలి**

**టీజీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు, మోదుగు వేలాద్రి**






**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ పడుతూ వస్తున్న ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పెండింగ్ లో ఉన్న అన్నిరకాల బకాయిలను వెంటనే విడుదల చేయాలని టీజీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు, మోదుగు వేలాద్రి ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశం మంగళవారం స్థానిక టీజీవో భవన్ నందు టీజీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు, మోదుగు వేలాద్రి అధ్యక్షత జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. కొన్నేళ్లుగా ఉద్యోగులకు రావలసిన బకాయిలు రావడంలేదని వెంటనే వాటిని విడుదల చేయాలని, బకాయిపడ్డ డిఎ లను విడుదల చేయాలని, పిఆర్సీని వెంటనే అమలుచేసి మెరుగైన పిఆర్సీని ఇవ్వాలని, ఉద్యోగులు దాచుకున్న జిపిఎఫ్, టిఎస్జిఎల్ఐ, సరెండర్ లీవ్ బకాయిలను, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లను విడుదల చేయాలని, ఉద్యోగుల హెల్త్ కార్డులను మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. సెప్టెంబర్ నెలలో జరగవలసిన డిపార్ట్మెంటల్ ప్రమోషన్ కమిటీని ఏర్పాటుచేసి వివిధ డిపార్ట్మెంట్లో ఖాళీగా ఉన్న పోస్టులకు ప్రమోషన్ల ఇవ్వాలని కోరారు. ఈ మధ్యన విడుదల చేసిన కొన్ని బకాయిలకు వారు కృతజ్ఞతలు తెలియజేస్తూ పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బకాయిలను కూడా వెంటనే విడుదల చేయాలని సమావేశంలో తీర్మానించారు. 2026 సంవత్సరపు నూతన డైరీ గురించి కూడా కార్యవర్గంలో చర్చించడం జరిగింది. ప్రభుత్వ పథకాలను, కార్యక్రమాలను టీజీవో డైరీ ద్వారా యాడ్ రూపంలో ఇవ్వడానికి జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు సహకరించాలని కోరారు. 2026 టీజీవో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కూడా వేగవంతం చేయాలని తీర్మానించడం జరిగిందన్నారు. నూతనముగా రాష్ట్ర కార్యవర్గంలోకి ఖమ్మం జిల్లా నుండి ఎన్నికైన కొండపల్లి శేషు ప్రసాద్ ని జిల్లా కార్యవర్గం ఘనంగా సన్మానించి అభినందించారు. జిల్లా కార్యవర్గంలో ఖాళీ అయిన స్థానాలకు జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ 2గా గంగవరపు నరేందర్ సబ్ రిజిస్టర్ ను, ఉపాధ్యక్షులుగా జి రమేష్ బాబు హెడ్మాస్టర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు కార్యవర్గం తీర్మానించింది. అనంతరం ప్రజాకవి, సాహితీవేత్త అందెశ్రీ అకాల మరణానికి బాధను వ్యక్తం చేస్తూ జిల్లా కార్యవర్గం ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యవర్గ సమావేశంలో అసోసియేట్ అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్, ట్రెజరర్ సూరంపల్లి రాంబాబు, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు కనపర్తి వెంకటేశ్వర్లు, సతీష్, హరీష్, పుష్పరాజ్, సింహాచలం, డాక్టర్ బి బాబు రత్నాకర్, భాస్కర్ రావు, తమ్మిశెట్టి శ్రీనివాస్, బానోతు నాగేశ్వరరావు, మోదుగు వెంకటేశ్వర్లు , మల్లయ్య, తాజుద్దీన్, గెజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.

# మౌలానా అబూల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు..










**కరీంనగర్ టౌన్ నవంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత రత్న, దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబూల్ కలామ్ ఆజాద్ 137వ జయంతి సందర్భంగా పెద్దపల్లి పట్టణంలో వివిధ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆజాద్ దేశ సేవలు, విద్యా రంగానికి చేసిన కృషిపై ప్రసంగించారు.తరువాత జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అన్ని పార్టీలు, మత పెద్దలు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అదనపు కలెక్టర్, DMWO పర్యవేక్షణలో సాగగా, కలెక్టర్ మౌలానా అజాద్ సేవలను స్మరించుకున్నారు.రేకుర్తి గర్ల్స్ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్‌లో విద్యార్థులతో సమావేశమై వారిని ఉద్దేశించి మాట్లాడారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి, ప్రిన్సిపాల్ షాలువాతో సన్మానించారు.చివరగా పెద్దపల్లి బైపాస్ వద్ద ఉన్న మౌలానా అజాద్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి వేడుకలు మంగళవారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, విద్యా వ్యాప్తికి కృషి చేసిన యోధుడు, భారతదేశ మొట్ట మొదటి విద్యాశాఖ మాత్యులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్, శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు చోటా బాబా, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కొంటెముక్కల నాగేశ్వరరావు, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, సామినేని వెంకటయ్య, కార్పొరేటర్ రాపర్తి శరత్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, నగర ఓబీసీ, ఎస్టీ, మైనారిటీ, ఐయన్టియుసి అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, శంకర్ నాయక్, షేక్ అబ్బాస్ బేగ్, నరాల నరేష్, కన్నం వైష్ణవి ప్రసన్నకృష్ణ, రజీ భాయ్, జహీర్, గడ్డం వెంకటయ్య, నూకారపు వెంకటేశ్వరరావు, బీరెడ్డి రమేష్, ముక్రం, ఫజల్, బందేల నాగార్జున, చంద్రిక, జాని, రమణ, సందీప్, శ్రీధర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అయ్యప్ప భక్తి నడుమ మహా అన్నదానం

- **అతిథులుగా ట్రాఫిక్ సిఐ అప్పల నాయుడు, ఎస్ఐ సాగర్**



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం 60వ డివిజన్ రామన్నపేట బొమ్మ స్వామి గుడిలో అయ్యప్ప స్వాముల భక్తి వైభవం కన్నుల పండువగా వెల్లివిరిసింది. మంగళవారం మండల దీక్షల ముగింపు సందర్భంగా కాలనీలోని బొమ్మస్వామి గుడి ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజన-కీర్తనలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదానం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ సిఐ అప్పల నాయుడు, ఎస్ఐ సాగర్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. నిర్వాహకులు వారిని సాంప్రదాయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. స్వామివారి దర్శనం అనంతరం సిఐ అప్పల నాయుడు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం గురుస్వామి గొలుసుల తిరుమలరావు ఆధ్వర్యంలో జరిగింది. శరణు శరణు అయ్యప్ప నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాలను స్వీకరించారు. ఈ వేడుకలో గురుస్వాములు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, తాడబోయిన రాంబాబు, చింతకాయల అంజయ్య, బరిగల శేఖర్, బార్ అనిల్, కట్ల నరసింహారావు, బండి మనోజ్ తదితరులు స్వామి సేవలో పాల్గొన్నారు.



# డిసెంబర్ 1న సెమీ క్రిస్మస్ వేడుకలు


- **ఖమ్మం జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ఐక్యవేదిక అధ్యక్షులు తిమోతి**



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :** డిసెంబర్ 1న ఉదయం 10 గంటలకు అల్లీపురం దైవ కృపా మినిస్ట్రీస్ ప్రార్థనా మందిరంలో ఏసుక్రీస్తు పుట్టిన సందర్భాన్ని పురస్కరించుకొని సెమీ క్రిస్మస్ ఆరాధన మహోత్సవం ఖమ్మం జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్, పాస్టర్స్ ఫెలోషిప్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా జరుగనున్నదని తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో అధ్యక్షులు తిమోతి, గౌరవాధ్యక్షులు వేముల సత్యం లు మాట్లాడారు. ఈ సమావేశం ప్రధాన కార్యదర్శి రాంబాబు అధ్యక్షతన జరిగినది. గత నాలుగు సంవత్సరాలుగా డిసెంబర్ 1వ తేదిన్నే ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి దైవ సేవకులు, పాస్టర్స్, బిషప్పులు, అన్ని ఫెలోషిప్స్ హెడ్స్ పాల్గొని ప్రతిఏటా సెమీ క్రిస్మస్ ఆరాధనలో దేవుని మహిమపరిచినట్లుగా ఈ సంవత్సరం కూడా గత ఏడాది కంటే ఘనంగా నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ప్రేమతో అందరిని ఆహ్వానిస్తున్నామని ఈ సెమీ క్రిస్మస్ ఆరాధన కార్యక్రమంలో వాక్యోపదేశకులుగా రాజమండ్రి, కొవ్వూరు ప్రాంతంలో పరిచర్య చేస్తున్నటువంటి ఇంటర్నేషనల్ స్పీకర్ సహోదరులు రవికుమార్ వస్తున్నారన్నారు. అదేవిధంగా ఫ్యాషన్ ఫర్ నేషన్ మినిస్ట్రీస్ వారు చక్కని వర్తమానం అందించటానికి సెమీ క్రిస్మస్ ఆరాధన వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. క్రైస్తవులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఏసుక్రీస్తు జన్మదినన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సమన్వయకర్త రాధాకృష్ణ, సలహాదారులు ప్రసాద్ రావు, నరసయ్య, జిల్లా సమన్వయకర్త పానుగంటి రాజరత్నం, ఎర్నెస్ట్ పాల్, జార్జిములర్ ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

# నాకు రక్షణ కల్పించండి

● మోడం కాజయ్య దర్గా-కాజీపేట



**హన్మకొండ, నవంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :** హన్మకొండ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమం లో వృద్ధుడైన మోడం కాజయ్య తన సమస్యను విన్నవిస్తూ నా పెద్ద కుమారుడు మోడం చంద్రశేఖర్ నుంచి నాకు ప్రాణభయం ఉందనీ నాకు నలుగురు సంతానం అందరికీ వివాహాలు అయ్యాయి పెద్ద కుమారుడు పెళ్లయినాక మూడు నెలలకే ఇంటి నుంచి వెళ్లిపోయాడు అప్పటి నుంచి మమ్ములను ఇబ్బంది పెడుతూ 100 ఫీట్ల రోడ్డు దగ్గర ఉన్న రెండంతస్తుల నివాసం లో ఉన్న క్రమంలో వచ్చి మమ్ములను బయటకు పంపించి తాను ఉంటున్నాడు నా భార్య 2020 జూలై 29న చనిపోయింది అప్పుడు కూడా రాలేదు మొదటి నుంచి నా చిన్న కొడుకు దగ్గరే ఉంటున్నాను నా బాగోగులు చూసుకుంటున్నాడు నా పెద్ద కుమారుడు తో మాకు ప్రాణ భయం ఉన్నది నాకు రక్షణ కల్పించాలి అతనిపై చట్ట పరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలనీ కోరారు.

## నేడు మేడారానికి నలుగురు రాష్ట్ర మంత్రులు రాక

**ములుగు నవంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :**మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అడ్లూరు లక్ష్మణ్, కొండా సురేఖ నేడు బుధవారం తాడ్వాయి గల మేడారంను సందర్శించనున్నారు, ఉదయం 11 గంటలకు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా మేడారం చేరుకుంటారు. మహా జాతర ఏర్పాట్లలో భాగంగా జరుగుతున్న పనులను క్షేత్రస్థా యిలో పరిశీలిస్తారు. మధ్యాహ్నం 12గం.కు అధికా రులతో సమీక్ష జరుపుతారు. 2గం.కు హెలికాప్టర్లో తిరుగు ప్రయాణ మవు తారు. మంత్రులు పర్యటనకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు.

## పర్వతగిరి సీఐ రాజగోపాల్‌కి ప్రతిష్ఠాపన ఆహ్వాన పత్రిక అందజేత

**ఘనపురం నవంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :**గణపురం మండలంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో జరగబోయే ప్రతిష్ఠాపన మహోత్సవానికి ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి.ఈ సందర్భంగా మంగళవారం ఆలయ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్, అర్చకులు ముసునూరి నరేష్ ఆధ్వర్యంలో రామాలయం ధర్మకర్తలు జంగిలీ వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు కలిసి పర్వతగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ బూర రాజగోపాల్ గారికి ప్రత్యేక ఆహ్వాన పత్రికను అందజేశారు.నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతిష్ఠాపన మహోత్సవం ఆధ్యాత్మిక వైభవంగా, భక్తి భరితంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు తుదిదశకు చేరుకున్నాయని తెలిపారు. భక్త సమాజానికి ఆధ్యాత్మిక చైతన్యాన్ని అందించే దిశగా మహోత్సవ కార్యక్రమాలు సిద్ధం చేస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్, మూలా శ్రీనివాస్ గౌడ్, భటిక స్వామి, మాదాసు మొగిలి గౌడ్, మాదాసు అర్జున గౌడ్, ఉయ్యాల బిక్షపతి గౌడ్, దయ్యాల భద్రయ్య, పాండవుల భద్రయ్య, మోటపోతుల రాజన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రామప్పలో హై అలెర్ట్ బాంబు స్క్వాడ్‌తో తనిఖీలు



**ములుగు నవంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :**ఢిల్లీలో జరిగిన పేలుడు ఘటన నేపథ్యంలో ములుగు జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. కేంద్ర భద్రత, నిఘా విభాగం సూచనల మేరకు మంగళవారం సాయంత్రం ప్రపంచ ప్రఖ్యాత రామప్ప దేవాలయం వద్ద బాంబు స్క్వాడ్తో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. పోలీసు జాగిలం, మెటల్ డిటెక్టర్ల సహాయంతో పరిసరాలను పరిశీలించారు. పర్యాటకుల రాకపోకలు, అనుమానితుల కదలికలపై నిఘా ఉంచారు

# తెలంగాణ మట్టి వాసనకు ప్రతిబింబం అందెశ్రీ కవిత్వం

● టియూడబ్ల్యూజె(ఐజెయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ ● ప్రెస్‌క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో అందెశ్రీకి ఘన నివాళులు



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ మట్టి వాసనకు ప్రతిబింబం అందెశ్రీ కవిత్వమని టియూడబ్ల్యూజె (ఐజెయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా రచయిత, కాలమిస్ట్ అందెశ్రీ సంతాపసభ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు జర్నలిస్టులు నివాళులర్పించారు. అనంతరం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగిన సభలో కె.రాంనారాయణ మాట్లాడుతూ.. నిరుపేద, నిరక్షరాస్యుడైన అందెశ్రీ గొర్రెల కాపరి నుండి ప్రజాకవిగా ఎదిగాడని అన్నారు. పల్లె జీవితంలోని కన్నీళ్లు, కష్టాలు, ప్రకృతిలో మార్పులు, మనుషుల బాధలను లోతుగా గమనించడం, అనుభవించడం ద్వారా అందెశ్రీ సహజసిద్ధమైన హృదయాన్ని కదిలించే ఆసు కవిత్వంతో అతితక్కువ సమయంలోనే ప్రజాకవిగా ఎదిగారన్నారు. తన పాటలతో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ కాంక్షను రగిల్చి లక్షలాది మందిని ఉద్యమ చైతన్యం వైపు నడిపించారన్నారు. ఆయన రాసిన 'జయ జయహే తెలంగాణ' గీతం రాష్ట్ర గీతమైందన్నారు. ఆయన జీవితం, సాహిత్యం అందరికీ ఆదర్శనీయమన్నారు. ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జర్నలిస్టులు కృషి చేయాలన్నారు. యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి మైసా పాపారావు, స్తంభాద్రి హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, యూనియన్ నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్ మాట్లాడారు. యూనియన్ నగర కోశాధికారి ఏలూరి వేణు, ప్రెస్‌క్లబ్ కోశాధికారి కళ్యాణ్, ఉపాధ్యక్షులు గండారపు రామారావు, సహాయ కార్యదర్శి శివాజీ, నాయకులు మందా వెంకటేశ్వర్లు, టి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సామినేని హంతకులను అరెస్టు చేయాలి

డీజీపీకి సీపీఐ (ఎం) రాష్ట్ర నాయకుల వినతి

రాజకీయ కక్ష్యలతోనే హత్య

ఘటన జరిగి 12 రోజులైనా కేసును ఛేదించటంలో నిర్లక్ష్యం



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన సీపీఐ (ఎం) రాష్ట్ర నాయకులు సామినేని రామారావు హంతకులను అరెస్ట్ చేయాలని కోరుతూ ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్ రావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెసరకాయల జంగారెడ్డి.. డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) బి. శివధర్ రెడ్డికి హైదరాబాదులో మంగళవారం వినతిపత్రం సమర్పించారు. పార్టీకి చెందిన సామినేని రామారావును అక్టోబర్ 31వ తేదీన పాతర్లపాడు గ్రామంలో ఉదయం 5:30 గంటల సమయంలో అతి కిరాతకంగా హత్య చేశారని... ఈ ఘటన జరిగి ఇప్పటికీ 12 రోజులు అవుతున్నా నిందితులను అరెస్టు చేయటంలో పోలీస్ శాఖ నిర్లక్ష్యం వహిస్తున్నదని ఆరోపించారు. **రాజకీయ కక్షతోనే హత్య** రామారావు బతికి ఉంటే సీపీఐ (ఎం)ను ఓడించటం సాధ్యం కాదని భావించి రాజకీయ కక్షలతోనే ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కుట్రపన్ని హత్య చేశారని ఆరోపించారు. హంతకులను నేను స్వయంగా చూశానని వారి పేర్లతో సహా రామారావు భార్య స్వరాజ్యం పోలీసులకు పిటిషన్ ఇచ్చినా ఇప్పటివరకు నిందితులను అరెస్టు చేయకపోవటాన్ని తప్పు పట్టారు. రామారావు నిస్వార్థ నాయకుడు, వారి స్వగ్రామానికి రెండుసార్లు ఆయన ఏకగ్రీవ సర్పంచిగా ఎన్నికయ్యారని తెలిపారు. రామారావు సతీమణి ఒకసారి గ్రామ సర్పంచ్ గా పనిచేసినట్లు పేర్కొన్నారు. గ్రామంలోని పేదలకు తమ సొంత భూమిని ఇండ్ల స్థలాల కోసం పంచిన చరిత్ర రామారావు కుటుంబానికి ఉందని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిగా రామారావు సేవలు అందించారని, సీపీఐ (ఎం)లో దాదాపు 50 ఏళ్లుగా కొనసాగుతున్నారని వివరించారు. గత కొంతకాలంగా తన స్వగ్రామం పాతర్లపాడులో ఉంటూ అభివృద్ధికి పాటుపడుతున్నట్లు తెలిపారు. ఇది సహించలేని కాంగ్రెస్ నాయకులు ఆయన ఉంటే రాజకీయంగా తమ మనుగడ సాగదని భావించి, కుట్ర చేసి హత్య చేశారని ఆరోపించారు. ఈ హత్యకు కారణమైన వారందరినీ అరెస్టు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డీజీపీకి వినతిపత్రం అందజేశారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం రాకేష్ దత్త పాదయాత్ర







**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు రాకేష్ దత్త ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల కై "ఖమ్మం నుంచి హైదరాబాద్" వరకు దాదాపు రెండు వందల యాభై కిలో మీటర్లు పాదయాత్ర కోసం సిద్ధమయ్యారు. ఈ నెల 17 వ తారీకు నుంచి పెండింగ్ లో ఉన్న 8,300 కోట్ల ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ తో చేసే పాదయాత్రలో భాగంగా ఖమ్మం వేదికగా బీజేపీ రాష్ట్ర నాయకులు గోంగూర వెంకటేశ్వర్లు, మోత్కూరు నారాయణ రావు చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. బీజేపీ నాయకులు గోంగూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... రాష్ట్రంలో డిగ్రీ ఆ పైస్థాయి ప్రైవేటు కాలేజీలు అన్ని మూతపడి ఆ కాలేజీల యాజమాన్యాలు సమ్మెబాట పట్టి చాలా రోజులైందని, ఆ యాజమాన్యాలకు గతంలో రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన తొమ్మిది వందల కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్ రిలీజ్ చేయమనీ అడుగుతున్నారన్నారు. ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలంటున్నారు, ఇంకా రావలసిన బకాయలు గురించి ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థుల భవిష్యత్తు, వారి పరీక్షలు ఇవేవీ ప్రభుత్వానికి పట్టడంలేదన్నారు. ఈ దేశాన్ని నిర్మించేటటువంటి విజ్ఞానాన్ని నేర్పే విద్యాసంస్థలు, అక్కడ నేర్చుకునే విద్యార్థులు గురించి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అవసరం లేదునుకుంటా అని విమర్శించారు. కేవలం తమ స్వార్థం కోసం, తమ అధికారాన్ని కాపాడుకోవడం కోసం మాత్రమే తమకు అవసరమైన వాటిని మాత్రమే పట్టించుకుంటూ పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనూ దేశంలోనూ దాదాపు 40 శాతం ఉన్నటువంటి యువత ఇలాంటి వాటి గురించి తప్పకుండా ఆలోచించాలని, చాలా మంది పేద విద్యార్థులు మొత్తం ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్ లు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. నా పాదయాత్ర చూసి అయిన ప్రభుత్వానికినికి సిగ్గు రావాలని రాకేష్ దత్త పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు రాకేష్ దత్త, ఖమ్మం బీసీ యువ నాయకులు జక్కుల రాజేష్, పెనుగురి కోటేశ్వరరావు, వినయ్, డాక్టర్ అల్తాఫ్, షేక్ ఏడుకొండలు యువత పాల్గొన్నారు.

# పేదలకు ఆరోగ్య భరోసా..!

● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవ

● 83 మందికి రూ. 29 లక్షల సహాయం



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పేద ప్రజల కష్టాలను తీర్చడమే నిజమైన ప్రజాప్రతినిధి లక్షణమని నమ్ముతూ... తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తున్నారు. వైద్య సహాయం అవసరమైన లబ్ధిదారుల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను వేగవంతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీకి చెందిన లబ్ధిదారులకు ఈ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మంత్రి పొంగులేటి కృషితో పాలేరు నియోజకవర్గానికి ప్రతి నెలా దాదాపు రూ. 1 కోటి విలువైన సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరవుతున్నాయని తెలిపారు. ఈ నిధులతో నెలకు 400 మందికి పైగా లబ్ధి పొందుతున్నారని వెల్లడించారు. తాజా పంపిణీలో 83 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 29 లక్షల విలువ చేసే చెక్కులను అందజేయడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. సీఎంఆర్ఎఫ్ సహాయం అందుకున్న పేద ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమకు ప్రభుత్వం అందించిన ఈ సహకారం ఎంతో గొప్పదని కృతజ్ఞతలు తెలిపారు.

## నిర్మాత బెల్లంకొండ సురేశ్‌పై భూకబ్జా కేసు.. ఫిల్మ్‌నగర్‌లో కలకలం



ప్రముఖ టాలీవుడ్ నిర్మాత బెల్లంకొండ సురేశ్‌పై భూకబ్జా ఆరోపణలతో కేసు నమోదైంది. హైదరాబాద్‌లోని ఖరీదైన ఫిల్మ్‌నగర్ ప్రాంతంలో తన ఇంటిని సురేశ్, ఆయన అనుచరులు అక్రమంగా ఆక్రమించుకున్నారని ఆరోపిస్తూ శివ ప్రసాద్ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటన సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే.. ఫిల్మ్‌నగర్ రోడ్ నం. 7లో ఉన్న తన ఇంటికి శివ ప్రసాద్ తాళం వేసి, కొంతకాలంగా బంధువుల వద్ద ఉంటున్నారు. ఇదే అదనుగా భావించిన బెల్లంకొండ సురేశ్, తన మనుషులతో కలిసి ఇంటి తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించారని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా ఇంట్లోని ఫర్నిచర్‌తో పాటు ఇతర సామగ్రిని ధ్వంసం చేసి, గోడలను పాడుచేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కొన్నాళ్ల తర్వాత ఇంటికి తిరిగి వచ్చిన శివ ప్రసాద్, లోపలి దృశ్యాలు చూసి దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ విషయంపై మాట్లాడేందుకు తన సిబ్బందిని బెల్లంకొండ సురేశ్ ఇంటికి పంపగా, అక్కడ తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుందని, వారిపై దాడికి కూడా ప్రయత్నించారని ఆయన వివరించారు. శివ ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఫిల్మ్‌నగర్ పోలీసులు.. బెల్లంకొండ సురేశ్‌పై బీఎన్ఎస్ 329(4), 324(5), 351(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే, ఈ తీవ్ర ఆరోపణలపై బెల్లంకొండ సురేశ్ వైపు నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# 'రాబందు' సినిమా ట్రైలర్ విడుదల చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



ప్రీతి నిగమ్, రామ్, భాను ప్రసాద్, సురేశ్ రాజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న కొత్త చిత్రం 'రాబందు'. జయశేఖర్ కల్లు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా ట్రైలర్‌ను తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విడుదల చేశారు. పులిజాల ఫిల్మ్స్ పతాకంపై పులిజాల సురేశ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సినిమా విడుదలకు సిద్ధమైన నేపథ్యంలో చిత్ర యూనిట్ ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది.

ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి ట్రైలర్‌ను ఆవిష్కరించి చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ దర్శకుడు సముద్ర ఒక లిరికల్ సాంగ్‌ను విడుదల చేయగా, నటి ప్రీతి నిగమ్ టీజర్‌ను లాంచ్ చేశారు. ఈ వేడుకలో సెన్సార్ బోర్డు సభ్యులు ఉపేంద్ర, రేణు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా దర్శకుడు జయశేఖర్ కల్లు మాట్లాడుతూ.. "సమాజంలో జరుగుతున్న కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా భారీ యాక్షన్ నేపథ్యంలో 'రాబందు' చిత్రాన్ని నిర్మించాం. మా సినిమా ట్రైలర్‌ను మంత్రి కోమటిరెడ్డి గారు విడుదల చేయడం చాలా సంతోషంగా ఉంది. నిర్మాత సురేశ్ గారు నాపై నమ్మకంతో ఈ అవకాశం ఇచ్చారు. సినిమా అద్భుతంగా వచ్చింది. నటీనటులు, సాంకేతిక నిపుణుల సహకారంతోనే ఇది సాధ్యమైంది. త్వరలో విడుదల కానున్న మా చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలని కోరుతున్నాను" అని తెలిపారు. అనంతరం దర్శకుడు సముద్ర మాట్లాడుతూ.. "దర్శకుడు జయశేఖర్ నాకు మంచి స్నేహితుడు. ఇది ఆయనకు నాలుగో సినిమా. 'యానిమల్' సినిమా లాగే 'రాబందు' అనే టైటిల్ చాలా మాస్‌గా, వైలెంట్‌గా ఉంది. టైటిల్‌కు తగ్గట్టే సినిమా కూడా ఉంటుందని ఆశిస్తున్నా. ఈ చిత్రం నటీనటులతో పాటు నిర్మాత, దర్శకుడికి మంచి విజయాన్ని అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అన్నారు. ఆయన వ్యాఖ్యలతో సినిమాపై ఆసక్తి పెరిగింది.



## ఇకపై అలాంటి పాత్రలు చేయను : మీనాక్షి చౌదరి

టాలీవుడ్‌లో వరుస అవకాశాలతో దూసుకెళుతున్న యువ హీరోయిన్ మీనాక్షి చౌదరి తన కెరీర్ విషయంలో ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. భవిష్యత్తులో పిల్లల తల్లిగా కనిపించే పాత్రలు చేయబోనని ఆమె తేల్చి చెప్పారు. 'హిట్ 2' చిత్రంతో భారీ విజయాన్ని అందుకుని, ఆపై 'గుంటూరు కారం'లో మహేశ్ బాబు సరసన మెరిసిన ఈ బ్యూటీ, ప్రస్తుతం ఇండస్ట్రీలో బిజీగా రాణిస్తున్నారు.

ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన మీనాక్షి, తన సినీ ప్రయాణం గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "దుల్కర్ సల్మాన్‌తో కలిసి నటించిన 'లక్కీ భాస్కర్' సినిమాలో కథ నచ్చడం వల్లే తల్లి పాత్రలో కనిపించాను. అయితే భవిష్యత్తులో అలాంటి పాత్రలు వస్తే మొహమాటం లేకుండా 'నో' చెబుతాను. నటిగా ఎలాంటి పాత్ర అయినా చేయాలి, కానీ కొన్ని పరిమితులు పెట్టుకోవడం అవసరం" అని ఆమె స్పష్టం చేశారు. సీనియర్ హీరోలతో కలిసి నటించడం తనకు ఇబ్బంది కాదని, దానిని ఒక కొత్త జానర్‌గా భావిస్తానని ఆమె పేర్కొన్నారు.

'ఇచ్చట వాహనములు నిలుపరాదు' సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన మీనాక్షి, 'హిట్ 2'తో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తర్వాత వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ అగ్ర హీరోల సరసన నటిస్తున్నారు. ప్రస్తుతం ఆమె మెగాస్టార్ చిరంజీవితో కలిసి 'విశ్వంభర' చిత్రంలో నటిస్తున్నారు. "చిరంజీవి గారితో చేస్తున్న విశ్వంభర సినిమా నా కెరీర్‌లో ఒక స్పెషల్ చాప్టర్‌గా నిలిచిపోతుందనే నమ్మకం ఉంది" అని ఆమె ధీమా వ్యక్తం చేశారు. అలాగే, వెంకటేశ్‌తో కలిసి నటిస్తున్న 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా షూటింగ్‌ను కూడా ఎంతో ఆస్వాదించానని తెలిపారు.

తనపై వచ్చే రూమర్ల గురించి కూడా మీనాక్షి స్పందించారు. "నా గురించి ఏదైనా విషయం చెప్పాలంటే నేనే స్వయంగా చెబుతాను. నాకు సోషల్ మీడియా ఉంది. కాబట్టి అనవసరమైన వదంతులను ఎవరూ సృష్టించాల్సిన పనిలేదు" అంటూ పుకార్లకు ఘాటుగా సమాధానమిచ్చారు.

## చై-అఖిల్‌కి ఆ ధైర్యం లేదు: నాగ్



ఆర్జీవీ తెరకెక్కించిన కల్ట్ క్లాసిక్ %-%శివ%-% దాదాపు 36 ఏళ్ల తర్వాత థియేటర్లలో రీరిలీజవుతున్న సంగతి తెలిసిందే. 4కేలో రీమాస్టర్ చేసిన వెర్షన్ ను డాల్బీ సౌండ్ తో సినిమా నవంబర్ 14న విడుదలకు సిద్ధంగా ఉంది. తాజాగా ప్రీమియర్ వీక్షించిన తరవాత దీనికి అద్భుత స్పందనలు వస్తున్నాయని చిత్రబృందం వెల్లడించింది. ప్రత్యేక ప్రీమియర్ వీక్షించిన నాగార్జునకు మూడు ఆసక్తికర ప్రశ్నలు ఎదురయ్యాయి. వీటిలో నాగచైతన్య, అఖిల్ ఈ సినిమాను ఎప్పుడైనా రీమేక్ చేయాలని అనుకున్నారా? అని ప్రశ్నించగానే, అందుకు వారికి ధైర్యం లేదని నాగార్జున నవ్వేసారు. ఈ సినిమాను తనకు ఇచ్చిన ఆర్జీవీకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇది లైఫ్ లో ఒకసారి మాత్రమే ఎదురయ్యే అనుభవం. నాన్న (ఏఎన్నార్) గారు ఈ సినిమా చూసిన రెండు రోజుల తర్వాత నన్ను డ్రైవ్ కి తీసుకెళ్లి సినిమా పెద్ద హిట్! అని అన్నారు... అని తెలిపారు. సినిమా చూసాక రకరకాల కామెంట్లు విన్నానని నాగ్ నాటి విషయాలను గుర్తు చేసుకున్నారు. రీమాస్టర్ వెర్షన్ చూసాక మళ్లీ కొత్త సినిమా చూస్తున్నానా? అన్న ఫీలింగ్ కలిగిందని నాగ్ అన్నారు. ఇదే వేదికపై చిత్ర దర్శకుడు ఆర్జీవీకి కొన్ని ఆసక్తికర ప్రశ్నలు ఎదురయ్యాయి. మరోసారి నాగార్జునతో కలిసి పనిచేస్తారా? అని ప్రశ్నించగా.. నేను మరొక సినిమా కోసం నాగార్జునను సంప్రదించాలంటే, హిట్ ఇచ్చిన తర్వాతే అలా చేస్తానని అన్నారు. 90లలో శివ ట్రెండ్ సెట్టర్ మూవీగా నిలవడంలో ఆర్జీవీ దర్శకత్వ ప్రతిభతో పాటు, నాగార్జున, రఘువరణ్ ల నటన, ఇళయరాజా మ్యూజిక్ కలిసొచ్చాయి. తన తొలి సినిమాతోనే ఆర్జీవీ మ్యాజిక్ మొదలైంది. ఈ సినిమాలో సైకిల్ చైన్ సీన్ ని నాగార్జునతో ఎలా చేయించానో ... దానిని ఎలా అంగీకరించాడో ఆశ్చర్యంగా ఉందని ఆర్జీవీ అన్నాడు. శివ చిత్రం నాగార్జునకు అంకితం అని అన్నారు. నేను రాత్రి అనే చిన్న సినిమా చేయాలనుకున్నప్పుడు నాగార్జున కోసం కథ రాయమన్నారు నిర్మాత వెంకట్. అప్పటికి నేను బ్రూస్ లీ %-%రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్%-% చిత్రాన్ని 50వ సారి చూసాను. ఆయనకు అంతటి అభిమానిని.. ఆ సినిమాలో రెస్టారెంట్ బ్యాక్ డ్రాప్ ని శివ కోసం కాలేజీ నేపథ్యంలో ఉపయోగించానని వర్మ తెలిపారు. నా కాలేజీ అనుభవాలన్నిటినీ కలిపి 20నిమిషాల్లోనే వన్ లైన్ తో రెడీ అయ్యానని తెలిపారు.


## చిరంజీవి సినిమాలో ఐటెం సాంగ్..?



మహిళల శరీరాకృతి ఎప్పుడూ ఒకేలా ఉండదని, ఐదేళ్లకు ఓసారి మార్పులు జరుగుతుంటాయని ప్రముఖ నటి తమన్నా భాటియా పేర్కొన్నారు. ఎల్లప్పుడూ ఒకే శరీరాకృతితో కనిపించలేమని ఆమె వివరించారు. బరువు తగ్గేందుకు ఇంజెక్షన్లు వాడుతున్నారంటూ తనపై జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తూ తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. పదిహేనేళ్ల వయసు నుంచే తాను నటిస్తున్నానని తెలిపారు. అప్పుడు ఎలా ఉన్నానో ఇప్పటికీ అలాగే ఉన్నానని తాను భావిస్తున్నట్లు చెప్పారు. అయితే, సినిమాల్లోని పాత్రల కోసం ఒక్కోసారి బరువు పెరగడం, మరోసారి తగ్గడం చేయాల్సి వస్తుందని తమన్నా వివరించారు. చిన్న వయసులోనే సినిమాల్లోకి వచ్చానని, కెమెరాతో తన ప్రయాణం సాగుతోందని చెప్పారు. ఇందులో దాచిపెట్టడానికి ఏమీలేదన్నారు.

ఇటీవల కాలంలో తమన్నా స్పెషల్ సాంగ్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా మారారు. ఆమె నటించిన 'కావాలయ్యా', 'డా డా డాస్' వంటి పాటలు షేక్ చేశాయి. ఇప్పుడు అదే జోరుతో చిరంజీవి సినిమాలో కూడా మాస్ ఆడియన్స్‌కు అదిరిపోయే కిక్ ఇవ్వడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. చిరంజీవి లేటెస్ట్ మూవీ 'మన శంకర వరప్రసాద్ గారు'లో స్పెషల్ సాంగ్ ఉండనుందని, అందులో మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా మెగాస్టార్‌తో కలిసి స్టెప్పులేయనున్నారని సమాచారం.

## ఓటీటీకి 100 కోట్ల సినిమా .. 'డ్యూడ్'



ప్రేమకథలకు యూత్ ఆడియన్స్ సపోర్ట్ ఎప్పుడూ ఉంటుంది. ప్రేమకథలో ఫీల్ ఉండాలే గానీ, వాళ్లు ఆ కంటెంట్ కి కటౌట్ పెట్టేస్తారు. వందల కోట్ల వసూళ్లను ముట్టజెప్పేస్తారు. అలాంటి సినిమాల జాబితాలోనే 'డ్యూడ్' కూడా చేరిపోయింది. ప్రదీప్ రంగనాథన్ .. మమిత బైజు జంటగా నటించిన ఈ సినిమా, అక్టోబర్ 17వ తేదీన థియేటర్లకు వచ్చింది. 35 కోట్లతో నిర్మించిన ఈ సినిమా, చాలా తేలికగా 100 కోట్లను వసూలు చేసి పెట్టింది. కీర్తీశ్వరన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను, కొత్త కోణంలో ఆవిష్కరించారు. కథలోని కొత్త పాయింట్ యూత్ కి ఎక్కేసింది. అలాంటి ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ ఫ్లాట్ ఫామ్ పైకి రావడానికి సిద్ధమవుతోంది. ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులను 'నెట్ ఫ్లిక్స్'వారు దక్కించుకున్నారు. ఈ సినిమాను ఈ నెల 14వ తేదీ నుంచి స్ట్రీమింగ్ చేయనున్నారు. అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన చేస్తూ పోస్టర్ ను కూడా వదిలారు. హీరో తన మేనమామ కూతురును ప్రేమిస్తాడు. ఆమెను పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంటాడు. ఆమె మనసులో మరొకరు ఉన్నారని తెలుసుకుంటాడు. వేరే కులానికి చెందిన వ్యక్తితో పెళ్లికి తన మేనమామ ఒప్పుకోడనే విషయం అతనికి తెలుసు. అప్పుడు అతను ఏం చేస్తాడు? ఫలితంగా ఎదురయ్యే పరిణామాలు ఎలా ఉంటాయి? అనేది కథ. ఐదు భాషల్లో ఓటీటీకి వస్తున్న ఈ సినిమాకి, ఈ వైపు నుంచి ఎలాంటి రెస్పాన్స్ వస్తుందనేది చూడాలి